Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక : 08 పేజీలు 8 వెల : 5 మంగళవారం 24 జూన్ 2025

ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం
అక్షరాన్నే ఆయుధంగా మలుచుకున్న పత్రిక

16th ANNIVERSARY
వార్షికోత్సవ ప్రత్యేక సంచిక

ప్రకటనదారులకు, పాఠకులకు మా నమస్సుమాంజలులు...

16వ వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేయుట గురించి పాఠకులారా !.. ఉత్తేజిత దినపత్రికను హృదయపూర్వకంగా అభిమానించినందుకు మేనేజ్‌మెంట్ మీకు అభినందనలు తెలియజేస్తుంది.

జన వాక్కులే వార్తలుగా మలుచుకొని నిజాన్ని ఇజంగా చేసుకొని నిరంతరం నూతన వరవడిలో పత్రికను మీ ముందుకు తెస్తున్నామన్నా విషయం మీకందరికీ తెలిసిందే.

పత్రిక నడవాలంటే ఆర్థిక మూలాలు ముఖ్యం. కావున మీరంతా వార్షికోత్సవ సందర్భంగా ప్రకటనలు మంజూరు చేసి పత్రికాభివృద్ధికి మీ వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా అందజేయవలసిందిగా ఆకాంక్షిస్తున్నాము ....

మీ... ఉత్తేజిత దినపత్రిక ఎడిటర్

తారీఫ్

బ్యాక్ కవర్ పేజీ మల్టీకలర్ : 50,000/-
ఇన్నర్ మల్టీకలర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ మల్టీకలర్ పేజీ : 70,000/-

బ్లాక్ & వైట్ పేజీ
బ్యాక్ పేజీ : 20,000/-
ఇన్నర్ పేజీ : 20,000/-
ఫ్రంట్ పేజీ : 30,000/-

ప్రకటనదారులకు విజ్ఞప్తి...

గమనిక : సకాలంలో ప్రకటనల తాలుకా ఫోటోలు మరియు మెటీరియల్‌ను ఉత్తేజిత తెలుగు దినపత్రిక విలేకరులకు అందజేయవలసిందిగా కోరడమైనది.



# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం

స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పాలన

మూడు రాజధానుల పేరుతో జగన్ వంచన

రాజధాని లేకుండా చేసిన ఘనత వైకాపాది

జగన్ దెబ్బకు పారిపోయిన పారిశ్రామిక వేత్తలు

ఇచ్చిన హామీలను అమలు చేస్తూ పోతున్నాం

సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో చంద్రబాబు

2లో..

పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు.



# అమరావతిలో పలు సంస్థలకు భూ కేటాయింపులు

గతంలో ఇచ్చిన సంస్థలకు అనుమతులు

రెండు సంస్థలకు కేటాయింపులు రద్దు

మంత్రివర్గ ఉపసంఘంలో పలుకీలక నిర్ణయాలు

వివరాలు వెల్లడించిన మంత్రి నారాయణ

అమరావతి: మంత్రివర్గ ఉప సంఘం సమావేశంలో రాజధాని అమరావతి భూములకు సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి భూముపై 16 అంశాల అజెండాపై చర్చించి.. 12 అంశాలకు ఉప సంఘం ఓకే చెప్పింది. ఎయిర్ ఇండియా, అంబికా దర్బార్ బత్తికి ఇచ్చిన భూములపై సరైన స్పందన లేని కారణంగా వారిని రద్దు చేసినట్లు మంత్రి నారాయణ వెల్లడించారు. సచివాలయంలో మంత్రి నారాయణ నేతృత్వంలో ఈ సమాశేం జరిగింది.. రాజధాని ప్రాంతంలో పలు సంస్థలకు భూకేటాయింపులపై ఈ సమావేశంలో చర్చించారు.. సమావేశానికి మంత్రులు నారాయణ, భరత్, అధికారులు హాజరయ్యారు.. వర్చువల్ గా ఈ సమావేశానికి మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్ హాజర య్యారు. 16 అంశాలకు గాను 12 అంశాలు మంత్రివర్గ ఉప సంఘంలో ఆమోదం జరిగిందని మంత్రి పొంగూరి నారాయణ వెల్లడించారు.. 2014- 19 కాలంలో రాజధానిలో భూములు కేటాయించిన సంస్థల్లో నాలుగు సంస్థలకి కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్టు పేర్కొన్నారు.. సెంటర్ బ్యూరో ఆఫ్ ఇన్విసిగేషన్ కు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ ఆమోదం తెలిపినట్టు మంత్రి నారాయణ తెలిపారు.. జుయాలజీకల్ ఆఫ్ సర్వే సంస్థకు రెండు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. స్టేట్ ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ కు ఐదు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఆంధ్రప్రదేశ్ కోపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్ కు మూడు ఎకరాలు కేటాయింపు కొనసాగిస్తూ.. ఈ నాలుగు సంస్థలకు గతంలో కేటాయించిన భూ కేటాయింపులను రివైజ్ చేసి ఆమోదం తెలిపినట్టు వెల్లడించారు.. ఇక, 2014- 19లో కేటాయించిన రెండు సంస్థలకు భూ కేటాయింపు లను రద్దు చేశాం. గెయిల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, అంబికా అగర్బత్తి కి భూ కేటాయింపులు రద్దు చేయగా.. కొత్తగా ఆరు సంస్థలకు భూ కేటాయింపులు చేశాం అన్నారు.. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇన్కమ్ టాక్స్ డిపా÷-టం÷-మెంట్ కు రెండు ఎకరాలు.. ఏపీ గ్రామీణ బ్యాంక్ కు రెండు ఎకరాలు.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కు 0.4 ఎకరాలు.. ఇంటిలిజెన్స్ బ్యూరో కి 0.5 ఎకరాలు. బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్ కి 0.5 ఎకరాలు.. బిజెపి పార్టీకి రెండు ఎకరాల చొప్పున కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నాం.

# వైసిపివి దిగజారుడు రాజకీయాలు



అమరావతి:వైసీపీని చూస్తుంటే రాజకీయాలు దిగజారిపోయాయన్న ఆవేదన కలుగుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. జగన్‌కు మానవత్వం లేదు.. హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడ్డారు. సోమవారం ఏపీ సచివాలయంలో హోంమంత్రి అనిత మీడియాతో మాట్లాడారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన సందర్భంగా జడ్‌ప్లస్ సెక్యూరిటీ కల్పించామని స్పష్టం చేశారు. పరామర్శకు వెళ్తూ జగన్ రోడ్‌షో చేశారని ధ్వజమెత్తారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై అనిత సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉదయం పదిన్నరకు తాడేపల్లి నుంచి బయల్దేరిన జగన్.. సాయంత్రం 4 గంటలకు రెంటపాళ్ల చేరుకున్నారని తెలిపారు. జగన్ కావాలనే బలప్రదర్శన చేసుకుంటూ వెళ్లారని చెప్పుకొచ్చారు. జగన్ వాహనం కింద ఓ వ్యక్తి పడినా ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. దయ, జాలి లేకుండా అతడ్ని ముళ్ల పొదల్లో పడేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సింగయ్యను సమయానికి ఆస్పత్రికి తరలిస్తే బతికేవారని హోంమంత్రి అనిత అన్నారు. దళితుడు జగన్ కారు టైర్ కింద నలిగిపోయినా పట్టించుకోలేదని మండిపడ్డారు. జగన్‌కు రాజకీయ లబ్ధి తప్పించి మనుషుల ప్రాణాలంటే లెక్క లేదా అని ప్రశ్నించారు. జగన్ పర్యటనలో ఇద్దరు చనిపోయినా పర్యటన కొనసాగించారని ÷ర్ అయ్యారు. బెట్టింగ్‌లో అప్పులపాలై చనిపోయిన వ్యక్తికి విగ్రహం పెట్టించారని చెప్పుకొచ్చారు. తన పర్యటనలో ఇద్దరు చనిపోయినా జగన్ రెడ్డి ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.

# డబ్బుంది కదాని బలప్రదర్శనలా

సింగయ్య మృతికి జగనే కారణం

పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల ఘాటు విమర్శలు



తిరుపతి: పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటన సందర్భంగా ఏటూకూరు బైపాస్ వద్ద చీలి సింగయ్య మృతికి ముమ్మాటికీ జగన్ నిర్లక్ష్యమే కారణమని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. చేసిన తప్పిదానికి క్షమాపణ చెప్పకుండా ఫేక్ వీడియో అని మభ్యపెట్టడం దారుణమని అన్నారు. తిరుపతిలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. జగన్ వ్యవహారశైలిపై తీవ్రంగా విమర్శలు గుప్పించారు. మానవత్వం ఉంటే రూ.5 కోట్లో, రూ.10 కోట్లో పరిహారం ఇచ్చి క్షమించమని అడగాలి గానీ, ఐదేళ్లు నిద్రపోయి.. ఇప్పుడు ప్రజా సమస్యలంటూ బయల్దేరడం విడ్డూరంగా ఉందన్నారు. 'జగన్‌వి బలప్రదర్శన, జన సమీకరణ కార్యక్రమాలు తప్ప.. ప్రజల కోసం కాదు. డబ్బుంది, బలముందని జగన్ నిరూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఆయన జనసమీకరణాలకు అనుమతులు ఇవ్వొద్దని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నా. ఘటన జరిగిన సమయంలో కారులో ఉన్న వారందర్నీ విచారణకు పిలవాలి. కారు కింద ఓ మనిషి పడిపోయాడని కనీస స్పృహ లేదు. కారులో ఉన్న వాళ్లు అలాగే ముందుకు వెళ్లడం దారుణం. తప్పు జరిగితే ఒప్పుకోకుండా ఫేక్ అంటూ సమర్థించుకుంటారా? జగన్ సైడ్ బోర్డ్ మీద నిలబడి జనాలకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. ఆయన పర్యటనకు అనుమతి ఇచ్చింది దాదాపు 5 వాహనాలకే.



2లో..

# ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన



2లో..

# ఇరాన్ ప్రతీకార దాడులు.. అమెరికా సైనిక స్థావరాలపైకి క్షిపణులు

అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా ప్రతీకార దాడులు చేపట్టినట్లు ఇరాన్ ప్రకటించింది.

# బనకచర్లపై ఎందాకైనా కొట్లాడతాం



హైదరాబాద్,జూన్23(ఆర్ఎన్ఎ): చౌటుప్పల్ నుంచి సంగారెడ్డి వరకు 201కి.మీ మేర ఆర్ఆర్ఆర్ నిర్మాణానికి తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. కాళేశ్వరం కమిషన్ కోరిన మేరకు కేబినేట్ మినిట్స్ వివరాలు అందించాలని నిర్ణయించారు. అలాగే రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతుభరోసా జమ అయినందున మంగళవార రాష్ట్రవ్యాప్తంగా భరోసా రైతు నేస్తం సభలు నిర్వహించాలని నిర్ణయించారు.

సోమవారం సుదీర్ఘంగా భేటీ అయిన కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. భేటీలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు. నేటితో రైతులందరికీ రైతుభరోసా పూర్తవుతుందని, 9 రోజుల్లో రూ. 9 వేల కోట్ల మొత్తాన్ని రైతులకు అందజేశామని తెలిపారు. రైతుభరోసా కార్యక్రమం పూర్తయిన నేపథ్యంలో మంగళవారం సాయంత్రం 4 గంటలకు సచివాలయంలో రైతుల సమక్షంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబోతున్నట్లు చెప్పారు. ఈ మేరకు కేబినెట్ నిర్ణయించిందన్నారు. రాష్ట్రంలోని అన్ని మండల కేంద్రాల్లోనూ పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కి గత కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా లేదా అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా కమిషన్‌కి అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. మంగళవారం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. 'వ్యవసాయం దండగ కాదు.. పండుగ అనేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి పొంగులేటి అన్నారు. తెలంగాణ నీటి వాటాను ఏపీకి అప్పగిస్తున్నారని దుష్ప్రచారం చేస్తున్నారు. బనకచర్ల బంకను మా ప్రభుత్వానికి రుద్దాలని ప్రయత్నిస్తున్నారు. ఈ ప్రాజెక్టు విషయంలో చట్టపరంగా, న్యాయపరంగా ముందుకెళ్తాం.

గోదావరి జలాల్లో ఒక్క చుక్క కూడా వదులుకోవద్దని నిర్ణయం తీసుకున్నాం. గోదావరి జలాల విషయంలో జులై మొదటి వారంలో కేంద్రం వద్ద రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినిపిస్తాం. కాళేశ్వరంపై ఈనెల 30లోపు కమిషన్‌కు పూర్తి వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం. కాళేశ్వరానికి గత ప్రభుత్వ మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? వివరాలు ఇవ్వాలని నిర్ణయించాం' అని పొంగులేటి వివరించారు. నూతన క్రీడా పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. క్రీడా

కోటాలో రిజర్వేషన్లు పెంచాలని, క్రీడాకారులను ప్రోత్సహించేలా పారితోషికాలు ఇవ్వాలని నిర్ణయించింది. మీడియా సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి కూడా పాల్గొన్నారు.

## బోథ్ మండలంలో పెద్దపులి సంచారం

ఆదిలాబాద్: ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలో పెద్దపులి సంచారం కలకలం సృష్టించింది. బోథ్ మండల సరిహద్దు ప్రాంతంలో పెద్దపులి తిరుగుతున్నట్లు నిర్ధారణ అయింది. ఈ ఏమరకు అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన ట్రాప్ కెమెరాల్లో పెద్దపులి కనిపించింది. దానికి రెండేండ్ల వయసు ఉంటుందని గుర్తించారు. దీంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. త్వరలో దానిని పట్టుకుంటామని వెల్లడించారు. కాగా, గత గురువారం బోథ్ అతవీ ప్రాంతంలో ఓ దూడపై పెద్దపులి దాడి చేసింది. దీంతో చుట్టుపక్కల తీవ్ర ఆందోళన నెలకొంది

# వేళ్లన్నీ ప్రభాకర్‌రావు వైపే..!

హైదరాబాద్: తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సోమవారం ఆరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఐదుసార్లు విచారణకు లోనైన ఆయన, ఈసారి కూడా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలతో నిర్ధారించింది. ఈ వ్యవహారంపై అధికారులు ప్రశ్నిస్తే ప్రభాకర్ రావు పూర్తిగా సహకరించట్లేదని సమాచారం. ఆయన నుంచి వచ్చే సమాచారంపై రాజకీయ పార్టీల నేతల ప్రమేయంపై స్పష్టత రావచ్చని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఐదు విచారణల్లో ప్రభాకర్ రావు సూటిగా సమాధానాలు ఇవ్వకుండానే తప్పించుకుంటున్నారని తెలుస్తోంది. మావోయిస్టులతో సంబంధాల పేరుతో వందల మంది

రాజకీయ నాయకులు, పాత్రికేయుల ఫోన్‌లు ఒకేసారి ట్యాప్ చేయడం వెనుక ఉన్న కారణాలను ప్రశ్నించినప్పటికీ, ఆయన క్లారిటీ ఇవ్వలేదని సమాచారం. అందుకే ఈ వ్యవహారాన్ని సిట్ బృందం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశముంది. ఈ కేసులో ప్రస్తుతం మరికొంతమంది రాజకీయ నాయకుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు ఇవాళ రికార్డ్ చేయనున్నారు. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అనేక మలుపులతో ముందుకు సాగుతోంది.


## జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలపై ఫోకస్

హైదరాబాద్: ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్.త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర

వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు.

నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్దాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

## ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ



హైదరాబాద్: తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బందయినట్టే అని హరీష్ పేర్కొన్నారు. ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? అనే సామెతను కోట్ చేస్తూ కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించారు.

బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలను అటకెక్కించి, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలును గాలికి వదిలేశారు అంటూ ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటి పరుగులు తీసినా, చేతల పరంగా మాత్రం ప్రజలు ఇంకా నిరీక్షణలోనే ఉన్నారని హరీష్ వ్యాఖ్యానించారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదని, పాలన అంటే ప్రతిపక్షాలపై కక్ష సాధించడమేనా? అంటూ ఆయన ప్రశ్నించారు. యాదవ, కురుమ వర్గాలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఆయన ప్రస్తావించారు. వంద రోజులలో గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పిన వాడివి, కానీ ఇప్పటి దాకా డిడి డిపాజిట్ చేసిన వారి సొమ్ము కూడా తిరిగి ఇవ్వలేని దుస్థితి మీది. మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్ ముందు గొర్రెలతో నిరసన అని వ్యాఖ్యానించారు. మీ మోసాన్ని ప్రజలు గుర్తుంచుకుంటారు.. ఇంకా జాగ్రత్త పడకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.

## ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం



సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

**25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన**

హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .

బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.

## ఇరాన్ ప్రతీకార దాడులు.. అమెరికా సైనిక స్థావరాలపైకి క్షిపణులు

ఇంటర్నెట్ డెస్క్: తమ అణు కేంద్రాలపై దాడులకు ప్రతీకారంగా అమెరికా సర్వశక్తులతో బదులిస్తామని ఇరాన్ హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే పశ్చిమాసియాలోని అమెరికా సైనిక స్థావరాలే లక్ష్యంగా టెహ్రాన్ ప్రతీకార దాడులు చేపట్టింది. ఖతార్, ఇరాక్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా స్థావరాలపై దాడి చేసినట్లు ఇరాన్ ప్రభుత్వ టీవీ వెల్లడించింది. దోహాలోని యూఎస్ స్థావరంపై 6 మిస్సైళ్లను ప్రయోగించింది. ఈ దాడులను టెహ్రాన్ ధ్రువీకరించింది. అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఖతార్ వెల్లడించింది. ఇరాన్ ప్రతీకార దాడులు చేయడంపై అమెరికా డొనాల్డ్ ట్రంప్ 'సిచువేషన్ రూమ్'కు వెళ్లి పరిస్థితులను గమనించారు. శక్తివంతమైన మిస్సైళ్లను ప్రయోగించినట్లు ఇరాన్ ఆర్మీ దళాలు తెలిపాయి. ఇరాన్ దాడుల వేళ ఖతార్, కువైట్, బహ్రెయిన్ తమ గగనతలాలను మూసివేశాయి. ఇరాన్ దాడుల నేపథ్యంలో ఎయిరిండియా కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియా, ఉత్తర అమెరికాలోని పలు నగరాలు, యూరప్ దేశాలకు తక్షణ విమాన సర్వీసులు నిలిపివేస్తున్నట్లు ఎయిరిండియా ప్రకటించింది. అంతకుముందు రెండు ఎయిరిండియా విమానాలను దారి మళ్లించారు. కువైట్‌కు బయలుదేరిన ఆకాశ విమానం 571 దాడుల నేపథ్యంలో ముంబయికి తిరిగివచ్చింది.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తో మార్పు చూపించాం



అమరావతి: డబుల్ ఇంజిన్ సర్కారు అధికారంలో ఉంటే ఎలా ఉంటుందో చూపించామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామన్న ఆయన.. అన్నీ చేసేశామని చెప్పట్లేదని, ఊహించిన దానికంటే ఎక్కువే చేశామని తెలిపారు. ఏడాది పాలన సందర్భంగా అమరావతిలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన 'సుపరిపాలనలో తొలి అడుగు' సమావేశంలో ఆయన మాట్లాడారు. వైకాపా ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయింది. మూడు రాజధానుల నమూనాతో రాష్ట్ర అభివృద్ధి కుంటుపడింది. మూడు ముక్కలాటతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశారు. పోలవరం పూర్తయితే రాష్ట్రానికి నీటి సమస్య సమసిపోతుంది. 2022-23కు నీతిఆయోగ్ నివేదిక ప్రకారం రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయింది. వైకాపా హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారు.సీఎం పదవి తనకు కొత్తకాదని.. నాలుగుసార్లు సీఎం అయినట్లు గుర్తు చేశారు. ప్రతిసారీ సమర్థంగా పరిపాలించి సుపరిపాలన అందించానన్నారు. 'మూడు పార్టీలు కలిసి అధికారంలో ఉన్నా ఎలాంటి సమస్య రాలేదు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా చెప్పిన మాట నిలబెట్టుకుంటాం. సుపరిపాలన అందించేందుకు అధికారులు కూడా కలిసి రావాలని అన్నారు.

వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మూడు ముక్కలాటతో ఏపీకి రాజధాని లేకుండా చేశారని చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వ విధానాలతో పెట్టుబడిదారుల్లో నమ్మకం పోయిందని చెప్పారు. కూటమి ప్రభుత్వంలో స్వర్ణాంధ్ర విజన్- 2047ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఉద్ఘాటించారు. పోలవరం పూర్తయితే ఏపీకి నీటి సమస్య సమసిపోతుందని వెల్లడించారు. వైసీపీ హయాంలో నిధులు మళ్లించి దుర్వినియోగం చేశారని మండిపడ్డారు. అధికారంలోకి రాగానే నాలుగు సంతకాలు పెట్టానని గుర్తుచేశారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చామని ప్రకటించారు. వైసీపీ హయాంలో రెవెన్యూ రికార్డులను అస్తవ్యస్థం చేశారని ఆరోపించారు. 213 అన్న క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం పెడుతున్నామని ఉద్ఘాటించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.11,400 కోట్లు సాయం చేశామని చెప్పారు. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తామని మాటిచ్చారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.12,500 కోట్లను కేంద్ర ప్రభుత్వం కేటాయించిందని అన్నారు. విశాఖపట్నం రైల్వేజోన్ పనులు వేగంగా జరుగుతున్నాయని వివరించారు. తల్లికి వందనం హామీని పూర్తిగా నిలబెట్టుకున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు కేంద్రం రూ.11,400 కోట్లు సాయం చేసింది. అమరావతిని మళ్లీ పట్టాలెక్కించాం.. పూర్తి చేస్తాం. పోలవరం ప్రాజెక్టుకు రూ.12,500 కోట్లు కేటాయించారు. విశాఖ రైల్వే జోన్ పనులు జరుగుతున్నాయి. 'తల్లికి వందనం' హామీని పూర్తిగా నిలబెట్టుకున్నాం. అడ్మిషన్లు పూర్తయ్యాక ఒకటో తరగతి, ఇంటర్ విద్యార్థులకూ ఇస్తాం. 90 శాతం రాయితీతో డ్రిప్ పరికరాలు ఇస్తున్నాం. సౌరశక్తి ఉత్పత్తి, వినియోగంపై విస్తృత ప్రచారం చేస్తున్నాం. ఆదరణ కింద ఎస్సీలు, బీసీలకు అండగా ఉన్నాం. హంద్రీనీవాకు ఒకే ఏడాది రూ.3,800 కోట్లు ఖర్చు చేస్తున్నాం. పర్యాటకానికి పరిశ్రమ హోదా కల్పించాం. రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్ పేరుతో నియోజకవర్గానికో కేంద్రం ఏర్పాటు చేస్తాం. ప్రతి కుటుంబం నుంచి ఒక ఆంత్రపెన్యూర్ రావాలి. అనేక కష్టాలున్నా.. 12.2 శాతం వృద్ధి రేటు సాధించాం. విజయవాడ, విశాఖ మెట్రోలకు అనుమతులు వస్తున్నాయి. మద్యం, ఇసుక విధానాలు కొత్తవి తెచ్చాం. ముందుకొచ్చిన పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాం. ఇప్పటివరకు 31 పారిశ్రామిక పాలసీలు తీసుకొచ్చాం అని వివరించారు.

రాయలసీమలో ముఠా తగాదాలు తుదముట్టించాం. వైకాపా హయాంలో గంజాయిని పెంచి పోషించారు. మేం వచ్చాక గంజాయి పంటను పూర్తిగా నిర్మూలించాం. గంజాయి పండించినా, అమ్మినా, వాడినా కఠిన చర్యలు తప్పవు. రాజకీయ ముసుగులో నేరాలు చేయాలంటే నావద్ద కుదరవు. మేం అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఇవ్వాల్సిన బకాయిలు తీర్చాం. సమస్యలు అధిగమించేలా కార్యాచరణ తయారు చేస్తున్నాం. ప్రభుత్వ నిర్ణయాలను అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో అమలు చేయాలి. కొత్త రోడ్లు వేశాం. పాడైన రోడ్లకు మరమ్మతులు చేశాం. వచ్చే మూడేళ్లలో అమరావతిని ఒక స్థాయికి తీసుకెళ్తాం. ప్రారంభోత్సవానికి మళ్లీ మూడేళ్లలో రావాలని ప్రధాని మోదీని కోరాం అన్నారు. గోదావరి మిగులు జలాలు రెండు రాష్ట్రాలు వాడుకోవచ్చు. ఏటా 3వేల టీఎంసీలు సముద్రంలోకి పోతున్నాయి. ఎంతగా వాడుకున్న 200 టీఎంసీలు మాత్రమే వాడుకోగలం. బనకచర్ల వద్ద ఎవరికీ ఇబ్బంది లేదు. గోదావరి జలాల వినియోగంతో 2 రాష్ట్రాలు బాగుపడతాయి. రాయలసీమను హర్టికల్చర్ హబ్‌గా మారుస్తాం. కోస్తాంధ్రను ఆక్వా కల్చర్ హబ్‌గా మారుస్తాం. ప్రజలపై ధరల భారం పడకుండా ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం.

అదే రోజున ఆటో డ్రైవర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తాం. సమాజంలో ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయి. ధనవంతుడు ఇంకా ధనికుడు అవుతున్నాడు. పేదవాడు ఇంకా పేదరికంలోకి వెళు_న్నాడు. మనతో పుట్టినవాళ్లు ఇంకా పేదరికంలోనే ఉన్నారు. సమాజం అండతోపైకి వచ్చినవారు తిరిగి సమాజానికి ఇవ్వాలి. బిల్‌గేట్స్ తన సంపదలో 99శాతం తిరిగి సమాజానికి ఇస్తున్నారు. సరైన సమయంలో సరైన సాయం చేస్తే.. అనేక మంది పైకి వస్తారు. పీ-4ను ఉద్యమ స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్లాలని కోరుతున్నా. ఈ కార్యక్రమంలో ధనికులు, పారిశ్రామికవేత్తలు, అధికారులు భాగస్వాములు కావాలి. రూ.9.34 లక్షల విలువైన ఎంవోయూలు చేశాం. కంపెనీలు వస్తే లక్షల మందికి ఉద్యోగాలు వస్తాయి. పెట్టుబడిదారులకు వివిధ రకాల రాయితీలు ఇస్తున్నాం. వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం' అని చంద్రబాబు అన్నారు. 'సుపరిపాలనలో తొలి అడుగు' పేరిట ఏడాది పాలనపై జ్యోతి ప్రజ్వలన చేసి ఈ సదస్సును చంద్రబాబు, పవన్ కల్యాణ్, పురంధరేశ్వరి, లోకేష్ ప్రారంభించారు.

Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018
ఉత్తేజిత దినపత్రిక
ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

# సంపాదకీయం

## చమురు కష్టలు తప్పవా?

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై త్రీవ ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన

వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యూచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్‌ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హోర్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపునులు హెచ్చరిస్తున్నాయి.

# ఇరాన్‌పై దాడులకు అమెరికాలో నిరసనలు

**ప్రజలు రోడ్లమీదకు వచ్చి ఆందోళనలు**

**ఇరాన్ హెచ్చరికలలో పలు నగరాల్లో అప్రమత్తం**



వాషింగ్టన్: ఇజ్రాయెల్‌కు మద్దతుగా.. ఇరాన్‌లోని కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించడం పట్ల ఆ దేశ ప్రజల్లో తీవ్ర నిరసన వ్యక్తమవుతోంది. ఆ క్రమంలో సోమవారం యూఎస్‌లోని బోస్టన్, వాషింగ్టన్, న్యూయార్క్ తదితర నగరాల్లో ప్రజలు రహదారులపైకి స్వచ్ఛందంగా తరలి వచ్చి ఆందోళనలు చేపట్టారు. ఆ క్రమంలో ఈ యుద్ధంలో ఇజ్రాయెల్‌కు అమెరికా మద్దతు ఇవ్వవద్దని.. ఇరాన్‌ను వదిలి పెట్టాలంటూ వారు ప్లకార్డులు చేత పట్టి బిగ్గరగా నినాదాలు చేశారు.

రాన్‌తో ఉన్న వివాదాన్ని సైతం నిరోధించాలని ఈ సందర్భంగా అమెరికాను వారు కోరారు. అలాగే ఇజ్రాయెల్‌కు మద్దతు ఇవ్వడం మానేయాలని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు సూచించారు. అదే విధంగా ఇరాన్‌తో యూదు దేశం వివాదంలో ఇకపై అమెరికాకు ఎటువంటి ప్రమేయం ఉండకూడదని వారు స్పష్టం చేశారు. అందు కోసం ప్రదర్శనకారులు బ్యానర్లు పట్టుకుని యుద్దానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఆదివారం ఇరాన్‌లోని మూడు కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఇరాన్‌ను వదిలేయాలంటూ అమెరికాకు ఆ దేశ ప్రజలు సూచించారు. బోస్టన్, చికాగోలోని పలు కీలక ప్రదేశాలతో

పాటు వాషింగ్టన్ డీసీలోని అధ్యక్ష భవనం వైట్ హౌస్, న్యూయార్క్‌లోని టైమ్ స్క్వేర్ ఎదుట ప్రజలు ఈ ఆందోళనలు చేపట్టారు. మరోవైపు ప్రజలు ఆందోళనలకు దిగడంతో పలు నగరాల్లో ప్రభుత్వం హై అలర్ట్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో సంస్కృతిక, మతపరమైన, దౌత్య కార్యాలయాల వద్ద భారీగా భద్రతా బలగాలను మోహరించారు. ఒకోవైపు అమెరికా వైమానిక దాడులపై ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ ఇర్వానీ స్పందారు. ఆ క్రమంలో అమెరికాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దని చెప్పినా.. తమ మాటను అమెరికా పెడ చెవిన పెట్టిందని పేర్కొన్నారు. అమెరికాపై ఎప్పుడు.. ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అంతకు ముందు ఇరానీ సుప్రీం కమాండర్ ఖమేనీ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్‌పై నిప్పులు చెరిగారు. కానీ ఇరాన్‌లోని అణు స్థావరాలపై వైమానిక దాడులు చేసిన అమెరికాను ఒక్క మాట అనకపోవడం గమనార్హం. ఇరాన్‌లో కీలక అణు స్థావరాలపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ నేపథ్యంలో ఇరాన్ స్పందించింది. ఈ దాడులతో దౌత్య సంబంధాలను అమెరికా నాశనం చేస్తుందంటూ ఐక్యరాజ్యసమితిలోని ఇరాన్ రాయబారి అమీర్ సయ్యద్ ఇర్వానీ మండిపడ్డారు. అయితే అమెరికా వ్యవహారాన్ని ఎప్పుడు ఏం చేయాలనేది తమ దేశ సైన్యం చూసుకుంటుందని ఇర్వానీ స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన చర్యలు చేపడుతుందని వివరించారు. ఆదివారం ఇరాన్‌లోని ముఖ్య అణు స్థావరాలు.. ఫోర్డో, నటాంజ్, ఇస్ఫహాన్‌పై అమెరికా వైమానిక దాడులు నిర్వహించింది. ఈ నేపథ్యంలో ఐక్యరాజ్యసమితిలోని భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా అంతర్జాతీయంగా శాంతి, భద్రతలకు పొంచి ఉన్న ముప్పు అనే అంశంపై చర్చించింది. ఈ సందర్భంగా ఇరాన్ రాయబారి అమిర్ సయ్యద్ ఇర్వానీ మాట్లాడుతూ.. ఈ యుద్ధంలో జోక్యం చేసుకోవద్దంటూ అమెరికాను పదే పదే తాము సూచించినట్లు వివరించారు.

జూన్ 13, జూన్ 21వ తేదీల్లో ఇరాన్‌పై ఇజ్రాయెల్, యూఎస్ నిర్వహించిన దాడులను ఈ సందర్భంగా ఇర్వానీ ఖండించారు. ఈ రెండు దేశాలు అంతర్జాతీయ చట్టాలను అతిక్రమించాయని మండిపడ్డారు. యూఎస్, బ్రిటన్, ఫ్రాన్స్‌తోపాటు

యూరోపియన్ యూనియన్‌లు రాజకీయ, చట్టవిరుద్ధంగా ప్రేరేపించిన చర్యల ఫలితంగా అవి జరిగాయని పేర్కొన్నారు. దౌత్య మార్గాలను ఇజ్రాయెల్ నాశనం చేస్తుందని విమర్శించారు. దౌత్యాన్ని నాశనం చేయాలని ఆ దేశం కంకణం కట్టుకుందంటూ ఇజ్రాయెల్‌పై ఇర్వానీ నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా ఇజ్రాయెల్ ప్రధాని బెంజమెన్ నెతన్యాహు, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అనుసరిస్తున్న వైఖరిపై ఇర్వానీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దౌత్య సంబంధాలును అమెరికా నాశనం చేయాలని నిర్ణయించుకుందని గత వారం పలు యూరోపియన్ సభ్య దేశాలతో ఇరాన్ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జరిపిన చర్చల్లో స్పష్టమైందని తెలిపారు. అలాంటి వేళ.. ఈ పరిస్థితిని ముగింపు ఎక్కడని ఇర్వానీ ఈ సందర్భంగా ప్రశ్నించారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తలపై ఐరాస అత్యవర భేటీ

**అమెరికా దౌత్యా నీతిని దెబ్బతీసిందని ఇరాన్ వెల్లడి**

**యుద్ధం లక్ష్యాలు నెరవేరాయన్న నెతన్యాహు**

**టెల్ అవీవ్:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, అమెరికా రణరంగంలోకి దిగడంతో

పశ్చిమాసియా రగులుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. అందులో ఐరాసలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవానీ మాట్లాడుతూ.. 'అమెరికా విదేశాంగ విధానాన్ని హైజాక్ చేసి.. నెతన్యాహు అగ్రరాజ్యాన్ని ఈ యుద్ధంలోకి లాగారు. అమెరికా చరిత్రలో ఇది మాయని మచ్చగా మిగిలిపోనుంది. దౌత్యాన్ని నాశనం

చేయడానికి అగ్రరాజ్యం కంకణం కట్టుకుంది. దీనికి సరైన సమయంలో దీటుగా బదులిస్తాం' అని హెచ్చరించారు. ఈ ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. టెహ్రాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండబోదని అన్నారు. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో తాము చేపట్టిన దాడుల్లో లక్ష్యానికి చేరువైనట్లు వెల్లడించారు. ప్రస్తుత ఇరాన్ పాలకులు మమ్మల్ని తుడిచిపెట్టాలని చూశారు. అందుకే ఈ ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. ఇందులో ప్రధానంగా మా అస్థిత్వానికి పొంచి ఉన్న రెండు ముప్పులను తొలగించాలనుకున్నాం. ఒకటి అణ్వాయుధాలు.. రెండు బాలిస్టిక్ క్షిపణులు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా మేం ఒక్కో అడుగు వేస్తూ ముందుకుసాగుతున్నాం. వాటికి మేం చేరువయ్యాం. టెహ్రాన్‌తో సుదీర్ఘకాలం యుద్ధం కొనసాగించబోం' అని ఇజ్రాయెల్ ప్రధాని వెల్లడించారు. అయితే, అనుకున్న ఫలితం రాకముందే పోరాటం నుంచి నిష్క్రమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ÷-పై అమెరికా బాంబు దాడులు చేసిన అనంతరం నెతన్యాహు మీడియాతో మాట్లాడారు. 'టెహ్రాన్‌లోని ఫోర్డో అణుకేంద్రాన్ని అమెరికా తీవ్రంగా ధ్వంసం చేసింది. అణ్వాయుధ కార్యక్రమంలో ఇరాన్‌ను వెనక్కి నెట్టాం. ముప్పును తొలగించుకున్నాం. లక్ష్యాలను సాధించడానికి అవసరానికి మించి మా చర్యలను కొనసాగించబోం. మా గ్గెట్‌ను చేరుకుంటే ఆపరేషన్ పూర్తయినట్లే. అప్పుడు యుద్ధం కూడా ఆగుతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్ అణుశుద్ధి కేంద్రాలే లక్ష్యంగా అమెరికా క్షిపణులు, బాంబర్లతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా స్పందించారు. 'యూదు శత్రువులు ఘోర తప్పిదం చేశారు. తీవ్ర నేరానికి పాల్పడ్డారు. దీనికి శిక్ష తప్పదు. తక్షణమే శిక్షించాల్సిన అవసరం ఉంది' అని పోస్ట్ చేశారు. అయితే, ఇందులో అమెరికా ప్రస్తావనను ఆయన తీసుకురాకపోవడం గమనార్హం. అమెరికా దాడులను ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా ఖండించారు. దీనికి అగ్రరాజ్యం మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు. దాడుల అనంతరం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. అమెరికాకు దీటుగా బదులిస్తామని పెజెష్కియాన్ తెలిపారు.

# హైదరాబాద్ పలు ప్రాంతాల్లో వర్షం



**నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం**

**నిజామాబాద్‌లో ఈదురుగాలుల వర్షం పడే ఛాన్స్**

**వాతావరణ విభాగం హెచ్చరిక**

హైదరాబాద్: హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుం టున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది.

ఈ నేపథ్యంలో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ లకు తల్లికి వందనం సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఎఫ్ఆర్ఎస్ రద్దు చేయాలని జూన్ 23న చలో కలెక్టరేట్ జయప్రదం చేయండి సి ఐ టి యు

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు జూన్ 23 సోమవారం పట్టణంలో స్థానిక అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ పిలుపు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ చాలా సంవత్సరముల నుండి చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ లకు మా ప్రభుత్వం వస్తే అంగన్వాడీలకు కనీస వేతనం ఇస్తామని ప్రస్తుత సీఎం విద్యాశాఖ మంత్రి హామీ ఇచ్చారు ప్రస్తుతము అంగనవాడి పిల్లలకు తల్లికి వందనం పథకమును అమలు చేయడం లేదు రేషన్ కార్డ్స్ ఇంటి స్థలాలు పెన్షన్లు ఇవ్వడం లేదు ఈ సమస్యలపై ఈనెల 23న చలో కలెక్టర్ ఆఫీస్ ధర్నాకు కదలి రావాలని అంగన్వాడీ వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి బి గోవర్ధనమ్మ అర్బన్ కార్యదర్శి ఎస్ నాగలక్ష్మి రూరల్ కార్యదర్శి కే శైలజ సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు పి గోవిందు బి రాముడు సిడిపిఓ గారికి డిమాండ్ల పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదాయపరిమితి గ్రామాల్లో పదివేల రూపాయలు అర్బన్ లో 12 వేల రూపాయలు లోపల ఉన్నవారికి తల్లికి వందనం వర్తింప చేస్తామని తెలిపారు శిశు సంక్షేమ శాఖ మంత్రి అంగన్వాడి వర్కర్స్ కు హెల్పర్స్ కు 11500- 7000 రూపాయలు ఇస్తున్నారని ఈ విషయం మంత్రి గారికి తెలియదా అని ప్రశ్నించారు కాబట్టి వర్కర్స్ కు హెల్పర్స్ కు తల్లికి వందన పథకమును తక్షణమే అమలు చేయాలని అలాగే సంక్షేమ పథకాలు రేషన్ కార్డు పెన్షన్లు ఇట్టి స్థలాలు ఇతర స్కీములు వర్తింప చేయాలని అలాగే గర్భవతులకు బాలింతలకు ఎఫ్ఆర్ఎస్ పేరుతో పౌష్టిక ఆహారమును కోతలు పెట్టి ఇబ్బంది పెడుతున్నానని కాబట్టి ఎఫ్ ఆర్ ఎస్ ను తక్షణమే రద్దు చేయాలని మాన్యువల్ గా పౌష్టికాహారమును పంపిణీ చేయాలని ఆదేశాలు ఇవ్వాలని కనీస వేతనం 26,000 ఇవ్వాలని గ్రాట్యూటీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్ల సాధనకై జూన్ 23న చలో కలెక్టరేట్ ధర్నా జయప్రదం చేయాలని వర్కర్స్ ను హెల్పర్స్కు యూనియన్ నాయకులు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రవికుమార్ మోహిన్ పాల్గొన్నారు

# గుండెపోటుతో మహిళా రైతు మృతి

**సి.బెళగల్ ఉత్తేజిత న్యూస్‌జూన్ 23**



సి.బెళగల్ మండలం పలుకుదొడ్డి గ్రామంలో ఆదివారం రాత్రి గుండెపోటుతో బోయ తిమ్మలమ్మ (42) అనే మహిళ రైతు మరణించింది. మృతురాలు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు బోయ తిములమ్మ ఆదివారం పగలంతా తమ పొలంలోనే ఉల్లినాటివేసి సాయంత్రం కాల సమయంలో ఇంటికి వచ్చింది. రాత్రి భోజనం అనంతరం తనకు గుండెల్లో నొప్పి మంటగా ఉందని కుటుంబ సభ్యులకు తెలపగా కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం సి.బెలగల్ ఆసుపత్రికి తరలించే లోపే మార్గమధ్యంలో మొండి బసప్ప గుడి ఆవరణంలో మరణించిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తిమ్మలమ్మకు భర్త చిన్న బజారి ఒక కొడుకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# ఎస్వీ మ్యూజియం అభివృద్ధి పనులపై సమీక్ష

**తిరుమల, ఉత్తేజిత ప్రతినిధి, జూన్ 22**





తిరుమలలోని శ్రీ వేంకటేశ్వర మ్యూజియం అభివృద్ధి పనులపై టీటీడీ అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరి సోమవారం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చీఫ్ మ్యూజియం ఆఫీసర్ (ఇన్‌చార్జ్) శ్రీ సోమన్ నారాయణ ఆధ్వర్యంలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అదనపు ఈవోకు మ్యూజియంలో ప్రస్తుత అభివృద్ధి పనుల పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా అదనపు ఈఓ మాట్లాడుతూ మ్యూజియాన్ని ప్రపంచ స్థాయి వస్తు ప్రదర్శనశాలగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. భద్రతా పరంగా తీసుకోవలసిన సమగ్ర చర్యలు, ఆధునిక సాంకేతికత ఆధారంగా సీసీ కెమెరాలు, హెడ్ కౌంట్ సెన్సార్లు, గార్డులు, గైడులు, తదితరాలను ఏర్పాటు చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. మ్యూజియం ప్రాంగణంలో అభిప్రాయ సేకరణ కోసం ఫీడ్‌బ్యాక్ కియోస్క్‌ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం ఆయన మ్యూజియం తెరిచే సమయం, టికెట్ ధర, కళాఖండాల సంరక్షణ గది, అధికారిక సెల్ఫీ పాయింట్ తదితర అంశాలపై కూడా సమీక్ష నిర్వహించారు. నిర్మాణ దశలో ఉన్న అన్ని పనులను నిర్దేశించిన సమయం లో పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో టీటీడీ సీఈ శ్రీ సత్య నారాయణ, ట్రాన్స్‌పోర్ట్ జీఎం శ్రీ శేషారెడ్డి, ఈఈలు శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ శ్రీనివాస్, శ్రీ మనోహర్, డీఈ ఎలక్ట్రికల్ శ్రీ చంద్రశేఖర్, వీజీఓ శ్రీ సురేంద్ర, హెల్త్ ఆఫీసర్ డా మధుసూదన్, మ్యూజియం క్యూరేటర్ శ్రీ శివకుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యువత పోరు" నిరసనకు జెండా ఊపి, కర్నూలు జిల్లా కేంద్రానికి బయలుదేరిన బుట్టా ప్రతుల్

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**

**ఎమ్మిగనూరు, జూన్ 23: సోమవారం**



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి అదేశాల మేరకు అధికార టీడీపీ కూటమి పాలనలో చోటుచేసుకుంటున్న అన్యాయాలను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న "యువత పోరు" కార్యక్రమం లో భాగంగా, కర్నూలు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించనున్న " ఈ కార్యక్రమానికి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు శ్రీ బుట్టా ప్రతుల్ జెండా ఊపి, నాయకత్వం వహిస్తూ కర్నూలు జిల్లా కేంద్రానికి బయలుదేరారు. ఆయన్ను అనుసరిస్తూ, ఎమ్మిగనూరు నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షులు డి. నజీర్ అహమ్మద్ గారి ఆధ్వర్యంలో పట్టణ యువ నాయకులు బోయ రాజు,ఎమ్మిగనూరు మండల యువ నాయకులు బి.బసిరెడ్డి,నందవరం మండల యువ నాయకులు సూర్య ప్రకాష్ రెడ్డి,గొనెగండ్ల మండల యువ నాయకులు జహంగీర్ వీరి వెంట యువజన శ్రేణులు పెద్ద ఎత్తున కర్నూల్ బాట పట్టారు. ప్రజా సమస్యలపై,యువతకు ఎన్నికల్లో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే వెన్నుపోటు పొడిచారు ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని ఎండగడుతూ, యువత దౌత్యరహిత పాలనకు గళం విప్పాలని సంకల్పంతో ఈ నిరసన కార్యక్రమం చేపట్టబడిందని నాయకులు స్పష్టం చేశారు. వైయస్సార్ భావజాలాన్ని నమ్ముకున్న యువత, రాష్ట్ర పునర్నిర్మాణానికి మళ్లీ జగన్ నాయకత్వం అవసరం అని నినాదాలతో ముందుకు సాగుతోంది





## జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా కమిటీ ఎన్నిక

**జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపికైన విజయ్, భార్గవ్.**

**తుగ్గలి: ఉత్తేజిత న్యూస్:**

జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (జేశాప్) జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా తుగ్గలి మండల పాత్రికేయులు విజయ్ (వార్త),భార్గవ్ (ఉదయం న్యూస్) ఎంపికయ్యారు. ఆదివారం రోజున కర్నూలులోని జిల్లా పరిషత్ కార్యాలయంలో జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ కర్నూలు జిల్లా మహాసభలను నిర్వహించారు. జేశాప్ ఉమ్మడి జిల్లాల మహాసభలకు ముఖ్య అతిథులుగా జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ మరియు కర్నూలు జిల్లా ఇన్చార్జ్ రమణా రెడ్డి,జేశాప్ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ వెంకట రెడ్డి,జేశాప్ స్టేట్ జనరల్ సెక్రెటరీ విజయ్ కుమార్ లు ముఖ్య అతిథులుగా హాజరై జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా విజయ్,భార్గవ్ లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేశాప్ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా ఎంపిక కాబడిన విజయ్,భార్గవ్ లు మాట్లాడుతూ జేశాప్ అసోసియేషన్ అభివృద్ధి కొరకు తమ వంతు కృషి చేస్తామని వారు తెలియజేశారు. తమపై నమ్మకం ఉంచి తమను ఎంపిక చేసినందుకు జేశాప్ రాష్ట్ర నాయకులకు,జిల్లా కమిటీ సభ్యులకు వారు ఒక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జేశాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు మోహన్,జిల్లా అధ్యక్షులు చిరంజీవి,రాష్ట్ర మరియు జిల్లా కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి..!

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



**ఇష్టానుసారంగా ఫీజుల దోపిడీ.**

**ప్రశ్నిస్తే ఎదురుదాడి... ప్రజాస్వామ్యంలో ఉన్నామా..?**

**ఆమ్యామ్యములకు అలవాటు పడిన విద్యాధికారులు ?**

**కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి.**

**నేషనల్ యాంటీ కరప్షన్ కమిటీ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న డిమాండ్.**

ఎమ్మిగనూర్ జూన్ 23. సోమవారం నియోజకవర్గం ఎమ్మిగనూరు పట్టణంలోని ప్రైవేట్ ,కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు దోపిడీ జరుగుతున్న విద్య అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరించడం సిగ్గుచేటని నేషనల్ యాంటీ కరప్షన్ ఆపరేషన్ కమిటీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ ఇంచార్జ్ మాధుగుండు ఈరన్న ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశ్నిస్తే ఎదురుదాడులు చేస్తున్నారని ఆయన ఆవేదం వ్యక్తం చేశారు. నర్సరీ ఫీజు ఒక ప్రైవేటు పాఠశాలలో 30000 అడ్మిషన్ ఫీజు పదివేలు తీసుకోవడం ఆశ్చర్యాన్ని గురిచేసిందన్నారు. విద్యను వ్యాపారంగా చేసి కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలో దండుకుంటున్న విద్య అధికారులు మాత్రం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. కార్పొరేట్ ,ప్రైవేట్ పాఠశాలలో ఫీజులు విషయమై అడిగితే మీ ఇష్టం వచ్చిన వాళ్ళు చెప్పుకోండి మా ఫీజు ఇంతే దీనికి ఏం చేయలేం అంటూ సమాధానం ఇస్తున్నారు. విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులను నడ్డి విరుస్తున్న. ప్రభుత్వము నిర్ణయించిన ఫీజు పట్టికను కార్పొరేట్ ,ప్రైవేటు పాఠశాలలు పాటించడం లేదు ఈ విషయమై విద్య అధికారులకు అనేక విద్యాసంఘాలు విన్నవించుకున్న విద్య అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించడం హాస్యాస్పదం అన్నారు. గత వారంలో జరిగిన ఓ సంఘటన ఏ ఐ ఎస్ ఎఫ్ విద్యార్థి సంఘాన్ని శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యాసంస్థ బయటికి నెట్టడం చూస్తూ ఉంటే మనము ప్రజాస్వామ్యంలో ఉన్నామా అని ఆశ్చర్యమేస్తుంద న్నారు. ఫీజుల విషయములో విద్య

అధికారులు నోరు మెదపకపోవడం ఆమ్యామ్యములకు అలవాటు పడ్డారని అనుమానము రేకెత్తి స్తుంది. ఫీజుల నియంత్రణలో కలెక్టర్ వెంటనే చొరవ తీసుకుని ప్రైవేట్ , కార్పొరేట్ విద్యా వ్యవస్థ లపై చర్యలు తీసుకుంటారు లేదు వేచి చూద్దాం....

## ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

టెలీఅవివ్: ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్,
ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించాలనుకున్న యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్టు తెలిపింది. మిసైళ్లను నిల్వ చేసిన స్థావరాలను కూడా నాశనం చేసినట్టు పేర్కొంది. కచ్చితమైన నిఘా సమాచారంతో ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది. ఇరాన్ మిలటరీ సామర్థ్యాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని, గగనతల యుద్ధంలో సంపూర్ణ ఆధిపత్యమే తమ లక్ష్యమని వెల్లడించింది. ఇరాన్ అణుస్థావరాలను అమెరికా ధ్వంసం చేశాక ఇజ్రాయెల్ మళ్లీ తన దాడులను కొనసాగిస్తోంది.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 244 అర్జీలు

**పి జి ఆర్ ఎస్ లో వచ్చిన ఆర్జీలకు త్వరితగతిన పరిష్కారం చూపాలి**

**ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్ ) ద్వారా ప్రజల నుండి అందే ప్రతి అర్జీలకు నాణ్యతగా గడువు లోపు పరిష్కారం చూపాలి : జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు**



**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,జూన్ 23:**

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలను నాణ్యతతో పరిష్కారం చూపి మానవతా దృక్పదంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా కలెక్టరేట్ కార్యాలయమునకు మారుమూల ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారులకు వేసవి దృష్ట్యా ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నిర్వహించిన పిజిఆర్ఎస్ పరిష్కార వేదిక ఆవరణంలో వారు కూర్చోడానికి వీలుగా కుర్చీలు, త్రాగునీటి సౌకర్యం, మజ్జిగ ప్యాకెట్లు వచ్చిన అర్జీదారులకు అందించి ఎటువంటి అసౌకర్యం కలగకుండా వారియొక్క సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. జిల్లాలోని డివిజన్, మండల స్థాయి వరకు ఆర్డీవోలు తాసిల్దారులు, ఎంపిడిఓ లు తదితర అధికారుల వీడియో కాన్ఫరెన్స్ అనుసంధానంతో అర్జీదారుల సమస్యలపై అధికారులతో అక్కడికక్కడే వర్చువల్ విధానంలో మాట్లాడి పరిష్కారం చూపుతున్నారు. ఈ సందర్భంగా పీజీఆర్ఎస్ అర్జీలను నిర్దేశిత గడువులోపు పరిష్కరించాలని, పెండింగ్ అర్జీలను నిర్ణీత గడువులోగా అర్థవంతంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి అధికారులను ఆదేశించారు.

స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేంద్ర రెడ్డి, శివశంకర్ నాయక్,సుధా రాణి, రోజ్ మా%శీ%డ్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు.

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి, ఆన్లైన్ నమోదుతో అర్జీదారులకు రసీదులు అందించారు.

**శాఖల వారీగా అర్జీల వివరాలు :**

రెవెన్యూ -117, పంచాయతీ రాజ్ -25, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -9, హెూం శాఖ -4, సివిల్ సప్లైస్ -9, స్కూల్ ఎడ్యుకేషన్ -27, డి ఆర్ డి ఏ- 5, విద్యుత్ శాఖ- 1, %ఖజూంషతీవఱం%- 14, హార్టికల్చర్ -1, ఏపీఐఐసి -1, ట్రైబల్ వెల్ఫేర్- 1, మెడికల్.ఎడ్యుకేషన్ - 2, సర్వే ల్యాండ్ రికార్డ్స్-6, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్- 1, విభిన్న ప్రతిభావంతుల శాఖ -1, సచివాలయ శాఖ -1, ఆర్టీసీ -4, జల వనరుల శాఖ -4, పశుసంవర్ధక శాఖ- 1, ఏపీ స్కిల్ డెవలప్మెంట్ -1, ఆర్ అండ్ బి -1, ఎస్ సి కార్పొరేషన్ %టఱఖుఖుఎవ% -1, రూరల్ డెవలప్మెంట్- 1, బి సి వెల్ఫేర్ -1, గనుల శాఖ- 1, మత్స్య శాఖ -3, ఎండోమెంట్-1 మొత్తం 244 అర్జీలు రావడం జరిగిందని సంబంధిత అధికారులు వచ్చిన అర్జీల పై దృష్టి పెట్టి వేగవంతంగా పరిష్కరించాలని స్పందనకు హాజరైన వివిధ శాఖల అధికారులను డి.ఆర్.ఓ ఆదేశించారు.



ఉత్తేజిత దినపత్రిక



# కేసీఆర్, కేటీఆర్ ప్రమేయంతోనే ఫోన్‌ట్యాపింగ్

అధికారి స్థానంలోకి విశ్రాంత అధికారి ప్రభాకర్‌రావును తీసుకొచ్చిందని, దీని వెనుక ఉద్దేశం ఫోన్ ట్యాపింగేనని ఆరోపించారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ప్రమేయంతోనే సదరు విశ్రాంత అధికారి ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. ఈ కుట్రలో భాగస్వాములైన వారందరూ జైలుకు వెళ్లక తప్పదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై మాట్లాడుతూ.. మంత్రి వర్గంలో చర్చించిన తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. 'పదేళ్ల పాలనలో తెలంగాణకు దక్కాల్సిన 968 టీఎంసీల జలాలపై భారాస నోరు మెదపలేదు. ఏపీ మాజీ సీఎం జగన్‌తో నాడు చెట్టాపట్టాలేసుకుని తిరుగుతూ రాష్ట్ర అవసరాల్ని పట్టించుకోలేదు. బనకచర్ల అంశంలో తెలంగాణకు రావాల్సిన వాటాలో ప్రభుత్వం రాజీపడే ప్రసక్తే లేదు. రూ.1.26 లక్షల కోట్లతో కట్టిన కాళేశ్వరంతో ఇప్పటి వరకు తోడింది వంద టీఎంసీలే. బడా కాంట్రాక్టర్ల జేబులు నింపేందుకే ఈ ప్రాజెక్టును నిర్మించారు. ఫలితంగా బీటలు వారింది' అని విమర్శించారు.

## క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి సహకరిస్తాం

హైదరాబాద్: ప్రముఖ క్యాన్సర్ వైద్యుడు నోరి దత్తాత్రేయుడు ఆదివారం జూబ్లీహిల్స్‌లో సీఎం రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. విద్య, వైద్య రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిని దత్తాత్రేయుడు అభినందించారు. రాష్ట్రంలో క్యాన్సర్ కేర్ సిస్టం అభివృద్ధికి అన్ని విధాలా సహకరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా తెలిపారు.

## బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వండి

నల్లకుంట: బీసీ రిజర్వేషన్ల ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని రాజ్యసభ సభ్యుడు, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్యను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత కోరారు. ఆదివారం హైదరాబాద్ విద్యానగర్‌లోని బీసీభవన్‌లో కృష్ణయ్యతో ఆమె భేటీ అయ్యారు. బీసీ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని కోరుతూ కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడారు. 'త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. శాసనసభలో బిల్లు పాస్ చేయించి రాష్ట్రపతికి పంపించామని చెబుతూ.. అమలు చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం చేతులు దులుపుకొనే ప్రయత్నం చేస్తోంది. ఈ అంశంలో ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తీసుకురావడానికి ఆర్.కృష్ణయ్యను కలిశాను. జులై 17న నిర్వహించ తలపెట్టిన రైల్‌రోకో విజయవంతానికి మద్దతు కోరా' అని వివరించారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ 'కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలి. ఈ అంశంపై రేవంత్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు ఎవరు ముందుకు వచ్చినా నా మద్దతు ఉంటుంది. బీసీల పోరాటానికి కవిత ముందుకు రావడం అభినందనీయం' అని పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, యునైటెడ్ ఫులే ఫ్రంట్ అధ్యక్షుడు శివశంకర్, సంఘాల నేతలు రామకృష్ణ, అనంతయ్య, మల్లేశ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం దృష్టిని మళ్లించేందుకే ఇరాన్‌పై అమెరికా దాడులు

అబిడ్స్: ఇరాన్‌లోని అణు కేంద్రాలపై అమెరికా దాడులను హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ ఖండించారు. ఈ మేరకు ఆయన ఆదివారం 'ఎక్స్'లో ఓ వీడియో పోస్టు చేశారు. "ఈ దాడులు అంతర్జాతీయ చట్టానికి, అమెరికా రాజ్యాంగానికి విరుద్ధం. ఈ చర్య ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలను రేకెత్తించింది. ఇప్పటికే ఉద్రిక్తంగా ఉన్న పశ్చిమాసియా ప్రాంతాన్ని మరింత సంఘర్షణలోకి నెట్టివేసే ప్రమాదం ఉంది. ఈ దాడుల ద్వారా అమెరికా పాలస్తీనియన్లపై జరుపుతున్న దాడులను కప్పిపుచ్చుకునేందుకు, ప్రపంచం దృష్టిని మళ్లించేందుకు ప్రయత్నిస్తోంది. 5-10 ఏళ్లలో ఇరాన్ 90% యురేనియం నిల్వలు చేసుకొని తీరుతుంది. ముస్లిం, అరబ్ దేశాలు ఇక ఇజ్రాయెల్ బ్లాక్‌మెయిలింగ్‌ను ఏమాత్రం భరించకుండా తమకు తాము రక్షణ పొందేందుకు అణు బాంబులు తయారు చేసుకునే అవకాశం లేకపోలేదు. ఇరాన్ వద్ద ఇక ఏమీ మిగిల్లేదని అమెరికా రక్షణ వ్యవహారాల అధిపతి చేసిన ప్రకటన దేనికి సంకేతం? పూర్తిస్థాయి యుద్ధం ప్రారంభమైతే పరిస్థితి ఏమిటి? పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ అమెరికా వెళ్లి ట్రంప్‌తో కలిసి భోజనం చేసింది.. ట్రంప్‌నకు నోబెల్ శాంతి బహుమతిని ఇవ్వాలని డిమాండ్ చేసింది ఇందుకోసమేనా?' అని ఒవైసీ ప్రశ్నించారు.

## 'రేషన్'కు 76,842 మంది అనర్హులు

హైదరాబాద్: రాష్ట్రంలో అనుమానాస్పద రేషన్ కార్డులపై క్షేత్రస్థాయి విచారణ ప్రక్రియ పూర్తయింది. గత 6 నెలల్లో రేషన్ తీసుకోనివారి వివరాలను అధికార యంత్రాంగం పరిశీలించింది. ఈ మేరకు లబ్ధిదారుల్లో 76,842 మంది అనర్హులుగా లెక్క తేలింది. ఈ వివరాలను పౌర సరఫరాలశాఖ జిల్లాలవారీగా కలెక్టర్లకు పంపించింది. కొద్ది రోజుల్లోనే వారిని రేషన్ లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించనున్నట్లు తెలిసింది. ఇకనుంచి వారికి రేషన్ కోటా నిలిపివేయనున్నట్లు పౌర సరఫరాలశాఖ వర్గాలు తెలిపాయి. రేషన్ లబ్ధిదారులకు ఉచితంగా బియ్యం ఇస్తున్నప్పటికీ చాలామంది తీసుకోవడం లేదు. ఇలా కనీసం గత 6 నెలలుగా రేషన్ తీసుకోని వారిని అనుమానాస్పద రేషన్ లబ్ధిదారులుగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వారి వివరాల్ని రాష్ట్ర ప్రభుత్వానికి పంపించింది. పౌర సరఫరాలశాఖ ఈ వివరాల్ని జిల్లా కలెక్టర్లకు పంపించి మండల స్థాయిలో రెవెన్యూ యంత్రాంగం ద్వారా స్థానికంగా విచారణ జరిపించింది. ఇందులో అర్హులు, అనర్హులను గుర్తించి ఆ వివరాల్ని పౌరసరఫరాలశాఖకు పంపించగా, రేషన్ జాబితా నుంచి తొలగించాలని నిర్ణయించింది. వలసలు, రెండుచోట్ల పేర్లు.. అనుమానాస్పద లబ్ధిదారుల్లో 60 శాతం మంది అనర్హులుగా తేలారు. ఇందులో ఇతర ప్రాంతాలకు వలస వెళ్లినవారు, చనిపోయినవారు, రెండుచోట్ల రేషన్ కార్డుల్లో పేర్లున్నవారు ఉన్నట్లు గుర్తించారు. క్షేత్రస్థాయి వివరాల ఆధారంగా పంపిన నివేదికలతో వారిపేర్లను తొలగించాలని నిర్ణయం తీసుకున్నారు. అనర్హులుగా తేలినవారు హైదరాబాద్, రంగారెడ్డి, నల్గొండ, మేడ్చల్ జిల్లాల్లో ఎక్కువగా ఉన్నారు.

# ఇరాన్ అమెరికా యుద్ధం



టెహ్రాన్/టెల్ అవీవ్/వాషింగ్టన్/న్యూఢిల్లీ/మాస్కో: పచ్చగడ్డి వేస్తే భగ్గున మండే శత్రుత్వంతో పరస్పర దాడులు చేసుకుంటున్న ఇరాన్, ఇజ్రాయెల్ మధ్యలోకి అగ్రరాజ్యం హఠాత్తుగా వచ్చి భీకరదాడులతో పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలను మరింత ఎత్తుకు ఎగదోసింది. పర్వతగర్భంలో పటిష్టంగా, రహస్యంగా ఉన్న ఫోర్డో యురేనియం శుద్ధి కర్మాగారాన్ని బద్దలుకొట్టే లక్ష్యంతో అమెరికా యుద్ధవిమానాలు వేల కేజీల బరువైన అతిభారీ బాంబులతో విరుచుకుపడ్డాయి.

ఇరాన్ రాజధాని సమీప ఫోర్డో అణుకేంద్రంపై శనివారం అర్ధరాత్రిదాటాక గంటలకు జీబీయూ%-%57 ఏ/బీ మ్యాసివ్ ఆర్డ్‌నెన్స్ పెనిట్రేటర్(ఎంఓపీ) గైడెడ్ బాంబులను అమెరికా బీ2ఏ స్పిరిట్ స్టెల్త్ బాంబర్ విమానాలు జారవిడిచాయి. ఈ బాంబులు 200 అడుగుల లోతుకు చొచ్చుకెళ్లి అక్కడి భూగర్భాన్ని బద్దలుకొట్టాయి. నతాంజ్ అణుకేంద్రంపైనా అమెరికా ఇవే బాంబులను వేసింది. మొత్తంగా 14 జీబీయూ బాంబులను ఉపయోగించినట్లు అమెరికా జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్, జనరల్ డేనియల్ కెయిన్ వెల్లడించారు.

ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్..

శనివారం అర్ధరాత్రిదాటగానే 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'పేరిట ఈ దాడులను చేసింది. అమెరికాలోని మిస్సోరీలోని వైట్‌హ్యాన్ వైమానిక స్థావరం నుంచి ఆరు బీ%-%2ఏ విమానాల దండు దండయాత్ర మొదలైంది. ఏకధాటిగా 37 గంటలపాటు ప్రయాణించి, మార్గమధ్యంలో గాల్లోనే ఇంధనాన్ని నింపుకుంటూ 11,400 కిలోమీటర్లు ప్రయాణించిమరీ ఫోర్డో, నతాంజ్ అణుకేంద్రాలపై ఒక్కోటి దాదాపు 14,000 కేజీల బరువుండే 14 బంకర్ బస్టర్ బాంబులను పడేశాయి. ఆ తర్వాత ఇస్ఫహాన్ అణుకేంద్రంపై అమెరికా జలాంతర్గామి 30 టోమాహాక్ క్రూజ్ క్షిపణులను ప్రయోగించింది. ఈ మూడు అణుకేంద్రాలపై 75 దాకా గైడెడ్ క్షిపణులను ప్రయోగించి విధ్వంసం సృష్టించింది. మొత్తంగా 125 విమానాలు ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నాయి. కొన్ని విమానాలు దాడిచేయగా మిగతావి శత్రుసేనలను తికమక పెట్టేందుకు వేర్వేరు దిశల్లో చక్కర్లు కొట్టాయి. మెరుపువేగంతో దాడులుచేసి తిరిగి తమతమ స్థావరాలకు చేరుకున్నాయి.

యుద్ధ, రవాణా, ఇంధన విమానాలు ఈ 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్'లో పాల్గొన్నాయి. అమెరికా దాడుల్లో అణుకేంద్రాల్లో మౌలికవసతులు ఏ స్థాయిలో నాశనమయ్యాయో ఇంకా అధికారికంగా వెల్లడికాలేదు. అయితే పర్వతం పైభాగంలో ఆరు భారీ రంధ్రాలు పడ్డట్లు తాజాగా తీసిన 'ప్లానెట్ ల్యాబ్స్ పీబీసీ'ఉపగ్రహ ఫొటోల్లో కనిపించింది.

అయితే అణుబాంబు తయారీని అడ్డుకునేందుకు బాంబులేశామని, ఇరాన్‌లో యుద్ధాన్ని ఎగదోసి, ప్రస్తుత ప్రభుత్వాన్ని పడగొట్టే ఉద్దేశ్యం తమకు లేదని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ స్పష్టంచేశారు. అయితే అణుబాంబు తయారీ సామర్యాన్ని ఇరాన్ సంతరించుకోవద్దనే లక్ష్యంతోనే తాము యుద్ధంలో పాల్గొన్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తమ సైనికచర్యను సమర్థించుకున్నారు.

తమపై ప్రతిదాడి చేస్తే మిగతా లక్ష్యాలపై దాడులు తప్పవని ఇరాన్‌ను హెచ్చరించారు. అయితే దాడుల తర్వాత ఆయా అణుకేంద్రాల నుంచి ఎలాంటి అణుధార్మికత వెల్లడైన ఛాయలు కనిపించలేదని అంతర్జాతీయ అణుఇంధన ఏజెన్సీ స్పష్టంచేసింది. దాడికి ముందే అక్కడి నుంచి యురేనియం నిల్వలను తరలించినట్లు ఇరాన్ అధికారులు వెల్లడించారు.

ఊహించనిస్థాయిలో దెబ్బకొడతాం: అబ్బాస్

ఓవైపు అణు మధ్యవర్తిత్వం కోసం స్వాగతం పలుకుతూ మరోవైపు సమరాగ్నిని రాజేస్తున్న అగ్రరాజ్యాన్ని ఊరికే వదిలిపెట్టబోమని ఇరాన్ ప్రతిజ్ఞచేసింది. చరిత్రలో ఎన్నడూలేని స్థాయిలో దాడులుచేసి బదులు తీర్చుకుంటామని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ ప్రకటించారు. ఇస్తాంబుల్‌లో జరుగుతున్న ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కోపరేషన్ సదస్సులో పాల్గొనేందుకు వెళ్లిన అబ్బాస్ ఆదివారం మీడియాతో మాట్లాడారు.

"దౌత్యనీతిని కాలరాస్తూ అమెరికా మాపై దాడులకు తెగబడింది. మేం దౌత్యాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టి దేశ రక్షణ కోసం భీకరపోరు చేయాల్సిన తక్షణావసరమిది. దుస్సాహసంతో దారుణంగా దాడులు చేసిన యుద్ధోన్మాద అమెరికా తదుపరి తీవ్ర పర్యావసానాలకు బాధ్యతవహించాల్సి ఉంటుంది. అమెరికా చర్యలకు ఇరాన్ తన సైన్యంతో బదులుతీర్చుకుంటుంది.

దేశ భద్రత, జాతీయ ప్రయోజనాల పరిరక్షణకు ఇరాన్ పాటుపడుతుంది"అని అబ్బాస్ అన్నారు. మరోవైపు తమపై దాడిచేసిన ఇజ్రాయెల్‌పైనా ఇరాన్ ఆదివారం మిస్సైళ్లను ప్రయోగించింది. తన అమ్ములపొదిలోని మధ్యస్థ శ్రేణి ఖుర్రమ్‌షహర్%-%4 క్షిపణిను సైతం ఇరాన్ ప్రయోగించింది. ఇది ఒకేసారి 1,500 కేజీల బరువైన వేర్వేరు వార్‌హెడ్లను ఏకంగా 2,000 కిలోమీటర్లదాకా మోసుకెళ్లగలదు. ఈ క్షిపణిని ఈ యుద్ధంలో వాడటం ఇదే తొలిసారి అని తెలుస్తోంది.

### దాడులను పొగిడిన ఇజ్రాయెల్

ఇరాన్‌పై అమెరికా దాడి చేయడాన్ని ఇజ్రాయెల్ స్వాగతించింది. ఇదొక అద్భుత, సాహసోపేత, చరిత్రాత్మక ఘటనగా అభివర్ణించింది. ఈ మేరకు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోగ్ మీడియాతో మాట్లాడారు. "దాడులు చేయాలని కోరాం. కానీ అమెరికా నిర్ణయం ముందస్తుగా మాకుతెలీదు. ఇదొక చారిత్రక నిర్ణయం.

అమెరికా నేరుగా దాడులు చేస్తున్నందున ఇక మేం దాడులు చేయబోమని అనుకోవద్దు. ఇరాన్ మా భూభాగాలపై క్షిపణులు వేస్తోంది. మేం వాటికి బదులు చెప్పాలి"అని ఇసాక్ అన్నారు. ఆదివారం సైతం ఇరాన్‌లోని డజనుకుపైగా మిలటరీ స్థావరాలపై దాడులుచేశామని చెప్పారు. అయితే ఆస్పత్రులు, మెడికల్ సెంటర్లపై ఇజ్రాయెల్ దాడులు చేస్తోందని ఇరాన్ ఆరోపించింది.

ఆదివారం నాటికి ఇజ్రాయెల్ దాడుల్లో ఇప్పటిదాకా ఇరాన్‌లో 865 మందిదాకా చనిపోయారని, 3,396 మంది గాయపడ్డారని వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'హ్యూమన్ రైట్స్ యాక్టివిస్ట్స్'సంస్థ ప్రకటించింది. మరోవైపు ఇరాన్ సుప్రీంనేత అయతొల్లా అలీ ఖమేనీని అత్యంత సురక్షిత బంకర్‌కు తరలించినట్లు తెలుస్తోంది. తమ దేశంలో 24 మంది చనిపోయారని, వేయి మంది గాయపడ్డారని ఇజ్రాయెల్ పాత లెక్కలనే చెబుతోంది

### మద్దతు కూడగట్టే పనిలో ఇరాన్

ఇరాన్‌పై దాడులను చైనా, రష్యా తీవ్రంగా ఖండించాయి. దాడుల తర్వాత ఇరాన్‌కు ప్రపంచదేశాల నుంచి సైనిక సాయం పెరుగుతుందని రష్యా వ్యాఖ్యానించింది. ఈ మేరకు రష్యా మాజీ అధ్యక్షుడు, దేశ భద్రతామండలి అధ్యక్షుడు దిమిత్రీ మెద్వదెవ్ 'ఎక్స్' లో ఒక పోస్ట్ పెట్టారు. "దాడుల కారణంగా ఆ అణుకేంద్రాలు పెద్దగా దెబ్బతినలేదు.

పైగా ఇరాన్‌కు బయటి మద్దతు పెరుగుతోంది. అణువార్‌హెడ్‌లు సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నాయి"అని అన్నారు. మరోవైపు రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో మంతనాలు జరిపేందుకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ ఆదివారం మాస్కోకు వెళ్లారు. భేటీ వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

జలసంధి దిగ్బంధం!!

ప్రపంచ చమురు జీవనాడికి పేరొందిన హొర్ముజ్ జలసంధిని మూసేస్తామని ఇరాన్ బెదిరించింది. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయానికి ఇరాన్ పార్లమెంట్ ఆమోదం తెలపింది. అయితే జాతీయ ప్రయోజనాలపై కీలక నిర్ణయాలు తీసుకునే 'సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్'ఇంకా దీనిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు.

అది కూడా ఆమోదిస్తే జలసంధి ద్వారా ముడి చమురు, సహజవాయువు రవాణా నౌకల రాకపోకలు స్తంభించిపోనున్నాయి. దాంతో ఇంధన కొరత ఎక్కువై, గిరాకీ పెరిగి, పెట్రో ధరలు మరింత అధికంకానున్నాయి. భారత్‌పై దీని ప్రభావం తీవ్రంగా ఉండే ప్రమాదముంది.

మరోవైపు, అమెరికా జోక్యం, బాంబు దాడులతో పశ్చిమాసియా ఉద్రిక్తతలు నెలకొనడంతో ఆదివారం ఇరాన్ అధ్యక్షుడు మసూద్‌తో భారత ప్రధాని మోదీ ఫోన్‌లో మాట్లాడారు. ఉద్రిక్తతలపై మోదీ తీవ్ర ఆందోళన వ్యక్తంచేశారు. చర్చలు, దౌత్యం ద్వారానే ఈ సమస్యకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ వివరాలను మోదీ తన 'ఎక్స్'ఖాతాలో వెల్లడించారు.

# మోడీకి కలిసి వస్తున్న విఫల ప్రతిపక్షం !

బాధ్యతలేని ప్రతిపక్షాల కారణంగా మోడీ ప్రభుత్వానికి చెక్ పెట్టే అవకాశం లేకుండా పోతోంది. ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తన బాధ్యతను సరిగా నిర్వహించలేక పోతోంది. దేశం ఏమైపోతున్నా పట్టించుకోవడం లేదు. బడ్జెట్ సమావేశాల్లో బాధ్యతాయుత ప్రతిపక్షంగా సమస్యలపై చర్చిస్తారని ఆశిస్తున్న దేశ ప్రజల అడియాశలు కాక తప్పడం లేదు. రాష్ట్రపతి ప్రసంగాన్ని బహిష్కరించారు. రాష్ట్రపతిపై తల్లీకుమారులు సోనియా, రాహుల్ అనుచిత వ్యాఖ్యలు చేశారు. వారి అహంకారానికి ఇది పరాకాష్ట అని చెప్పాలి. ఇకపోతే అనవసర సమస్యలపై మాట్లాడుతున్న కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు, దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చకు సిద్ధంగా ఉండడం లేదు. ఒకప్పుడు బడ్జెట్ సమావేశాల్లో ప్రతిపక్షాలను చూస్తే అధికార పక్షం వణికి పోయేది. ఏ సమస్యను ఎక్కడ లేవదీస్తారో అన్న భయం ఉండేది. ప్రతిపాదనల్లో కోతలు విధించేవారు. సవరణలకు పట్టుబట్టేవారు. అదనపు కేటాయింపులు జరిగేలా చూసేవారు. కమ్యూనిస్టుల ప్రధానంగా ఈ పాత్ర పోషించేవారు. కానీ కమ్యూనిస్టులు లేకపోవడం, ఉన్న కాంగ్రెస్ పార్టీ అధికారానికి బాగా అలవాటై పోవడం వల్ల ప్రతిపక్ష బాధ్యతలను సరిగా నిర్వహించడం లేదు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం వెండి ధరలు అమాంతంగా పెరుగుతున్నాయి. నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఉప్పులు,పప్పులు సామాన్యుడికి అందనంతగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో సమావేశాల్లో ఒక్కో సమస్యపై చర్చించినా సమయం సరిపోదు. కానీ కాంగ్రెస్, ఇతర విపక్ష సభ్యులు అనవసర సమస్యలను నెత్తికి ఎత్తుకుని సభా సమయాన్ని వృధా చేసుకుంటున్నాయి. అభివృద్ధి పేరుతో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం ఊదర గొడుతూ కాలక్షేపం చేస్తోంది. పదేళ్ల పాటు యూపిఎ పాలన అంతా కుంభకోణాలమయంగా మారింది. వారూ ఓటమి చెందారు. తరవాత 2014లో మరోమారు బిజెపి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావిగానే గుర్తించాలి. కోట్లాదిమందిని పేదరికం నుంచి బయటపడేశానని ప్రధాని మోడీ పదేపదే చెబుతున్నారు. అయితే పెరుగుతున్న ధరలతో సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తన బడ్జెట్ ప్రసంగంలో పేర్కొనడం చూస్తే.. ఎండమావిని చూపి నీళ్లు తాగమనే మాటలు చెబుతున్నారన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్న మాటలన్నీ డొల్లగా చూడాల్సిందే. అప్పటికి వందేళ్ల స్వాతంత్ర్య భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయటపడేశాం అని పదేపదే చెబుతున్నారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి.

# త్వరలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో బీమా సవరణ బిల్లు

భారత బీమా రంగంలో కొత్త కొత్త మార్పులు రానున్నాయి. అవును రాబోయే రోజుల్లో మరిన్ని ప్రైవేటు పెట్టుబడులు రానున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పరిమితిని 74 శాతం నుంచి 100 శాతానికి పెంచే ప్రతిపాదనతో ఉన్నారు. అందుకు సంబంధించిన బీమా సవరణ బిల్లు త్వరలో పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ప్రవేశించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ముసాయిదా సిద్ధంగా ఉంది. త్వరలో కేబినెట్ ఆమోదానికి పంపనున్నారు. ఆ తర్వాత బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశపెట్టే ప్రక్రియ మొదలవుతుంది.




### ఈ మార్పుల వెనుక ఉద్దేశం ఏంటి

బీమా రంగాన్ని మరింత బలోపేతం చేయడం, గ్లోబల్ పెట్టుబడులను ఆకర్షించడం, వ్యాపార అవకాశాలు విస్తరించడం ప్రధాన లక్ష్యం. ఇకపోతే, వినియోగదారులకు కూడా మరిన్ని ఆఫర్లు ఉంటాయి. ప్రైవేటు పెట్టుబడులు పెరిగితే, ఇంకొన్ని కొత్త కంపెనీలు మార్కెట్లోకి వస్తాయి. తద్వారా వినియోగదారులు మెరుగైన సేవలను పొందడంతోపాటు ఆఫర్లు పొందే ఛాన్సుంది.

### బడ్జెట్ నుంచి మొదలైన మార్పు

2024 బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించిన ఈ ప్రతిపాదన ఇప్పుడు కార్యరూపం దాల్చబోతోంది. ఇది ఆర్థిక రంగాన్ని ఆధునీకరించే విస్తృత సంస్కరణల భాగంగా తీసుకొస్తున్నారు. ప్రస్తుతం ఉన్న 74 శాతం FDI పరిమితిని పూర్తిగా తొలగించి, విదేశీ కంపెనీలు భారత బీమా కంపెనీలలో 100 శాతం వాటాను స్వాధీనం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

### బీమా చట్టానికి కీలక సవరణలు

ఈ బిల్లు ద్వారా కేవలం FDIని పెంచడం మాత్రమే కాదు, ఇతర కీలక మార్పులు కూడా వస్తున్నాయి

చెల్లించిన మూలధన అవసరాలు తగ్గింపు

మిశ్రమ లైసెన్సులు అనుమతించడం

ఏజెంట్లకు బహుళ సంస్థల ఉత్పత్తులు విక్రయించే స్వేచ్ఛ

ప్రత్యేక ఏజెంటు మోడల్ నుంచి బయటకు రావడం

ఇవన్నీ బీమా రంగంలో పోటీని పెంచి, వినియోగదారులకు కొత్త అవకాశాలను అందించనున్నాయి

### మూడు ప్రధాన చట్టాల్లో సవరణలు

బీమా చట్టం - 1938

LIC చట్టం - 1956

IRDAI చట్టం - 1999

LIC బోర్డుకు మరింత స్వయం ప్రతిపత్తి ఇచ్చేలా LIC చట్టాన్ని కూడా సవరించనున్నారు. ఈ మార్పులు LIC వంటి ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత అనుకూలంగా ఉండే విధంగా ఉంటాయి.

### పాలసీదారుల ప్రయోజనాలపై దృష్టి

ఈ ప్రతిపాదిత మార్పులు కేవలం పెట్టుబడులకు సంబంధించి కాకుండా, పాలసీదారుల భద్రత, సేవల నాణ్యత వంటి అంశాలపై దృష్టి పెడతాయి. ఎటూ చూసినా, బీమా మార్కెట్లో పోటీ పెరగడం వల్ల వినియోగదారులకు ఎక్కువ ఎంపికలు, తక్కువ ప్రీమియం, వేగవంతమైన క్లెయిమ్ ప్రాసెసింగ్ వంటి ప్రయోజనాలు వచ్చే ఛాన్సుంటుంది.

### కీలక మార్పులు

ప్రస్తుతం దేశంలో: 25 జీవిత బీమా సంస్థలు, 34 జనరల్ బీమా సంస్థలు ఉన్నాయి. వీటితో పాటు కొత్త కంపెనీలు మార్కెట్‌లోకి రావడం ద్వారా మౌలిక సదుపాయాల పెరుగుతాయి. దీంతోపాటు సాంకేతికత ఆధారిత సేవలు అందుబాటులోకి రావడం ద్వారా రాష్ట్రాల, గ్రామీణ ప్రాంతాల వరకు బీమా సేవలు మరింత విస్తరించే అవకాశం ఉంది.

## కృత్రిమ మేధతో నైపుణ్యాలకు కొత్త రూపు

**మరిన్ని ఉద్యోగాలకు వీలు: టీసీఎస్ హెడ్**



దిల్లీ: కృత్రిమ మేధ (ఏఐ)తో కొత్త టెక్నాలజీలు పుట్టుకొస్తాయని, తద్వారా పని స్వభావంలో మార్పులు వస్తాయని టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఏఐ గ్లోబల్ హెడ్ అశోక్ క్రిష్ తెలిపారు. నైపుణ్యాల అభివృద్ధికి చోదకంగా ఏఐను పరిగణించాలని, ఉద్యోగాలకు ముప్పుగా చూడరాదని అన్నారు. కంపెనీల్లో చాలా మార్పులు చోటుచేసు కుంటున్నాయని, ఏఐను ఒక ఐటీ ప్రాజెక్టుగా చూడటం లేదని, బోర్డు స్థాయి ప్రాధాన్యంగా మారిందని తెలిపారు. ఏఐ అనేది కేవలం ఒక సాంకేతిక మార్పు కాదని, ఉద్యోగులు పనిచేసే తీరును మార్చే ఒక సాంస్కృతిక మార్పు అని వివరించారు. గత మూడు దశాబ్దాల్లో మెయిన్‌ఫ్రేమ్స్ నుంచి ఇంటర్నెట్ వరకు.. ఆ తర్వాత ఇ-కామర్స్, డిజిటల్, క్లౌడ్ వంటి సాంకేతిక పరమైన మార్పులు వచ్చాయని.. భారీ మార్పులు చోటుచేసుకున్న ప్రతిసారీ, భవిష్యత్‌పై ఉద్యోగులకు కొత్త భయాలు రావడం సహజమేనన్నారు. ఏఐ భవిష్యత్తు విప్లవమని, తద్వారా మరిన్ని టెక్నాలజీలు వస్తాయని, ప్రక్రియలు సులభతరం అవుతాయని అశోక్ క్రిష్ పేర్కొన్నారు. ఈ సాంకేతికత వల్ల ఉద్యోగాలు పోతాయనే భయాలు వదిలేసి, నైపుణ్యాలు పెంచుకుని ముందుకు సాగేందుకు ప్రయత్నించాలని ఉద్బోధించారు. 'ప్రస్తుతం ఒక ప్రాజెక్టులో 100 మంది పనిచేస్తుంటే, ఏఐ వల్ల 50 మంది సరిపోవచ్చు. అయితే మరిన్ని కొత్త ప్రాజెక్టులు/సేవలకు అవకాశం ఉంటుందన్నది గమనించాలి' అని వివరించారు. గత దశాబ్దిలోనే/మానవ చరిత్రలోనే అతిపెద్ద సాంకేతిక విప్లవంగా ఏఐని చూడొచ్చునీ పేర్కొన్నారు. హ్యూమనాయిడ్ రోబోటిక్స్ కంపెనీలు, సమాజంలో పెనుమార్పులకు కారణమవుతాయని తెలిపారు.

## సౌర ఫలకాల తయారీ ప్రారంభించిన రిలయన్స్

దిల్లీ: ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ (ఆర్ఐఎల్) సౌర ఫలకాల (ఫోటోవోల్టాయిక్ మాడ్యూళ్ల) తయారీని ప్రారంభించింది. బ్యాటరీ నిల్వ ఉత్పత్తి సౌకర్యాలను నిర్మించే పనిలో నిమగ్నమై ఉన్నట్లు సంస్థ తెలిపింది. 2035 నాటికి నికర శూన్య ఉద్గారాల స్థితిని చేరుకునే లక్ష్యంలో భాగంగా, పునరుత్పాదక ఇంధనం, నిల్వ, హైడ్రోజన్ ఉత్పత్తి కోసం 2021లో 10 బిలియన్ డాలర్ల (సుమారు రూ.85,000 కోట్ల) ప్రణాళికను రిలయన్స్ ప్రకటించిన సంగతి విదితమే. ఇందులో భాగంగా సౌర పీవీ మాడ్యూళ్ల తొలి లైన్ ఏర్పాటు చేయడం పూర్తయిందని రిలయన్స్ తెలిపింది. వీటి ఉత్పత్తిలో ఉన్న అదానీ గ్రూప్, టాటా, వారీ ఎనర్జీ, విక్రమ్ సోలార్ వంటి సంస్థల జాబితాలో చేరింది.

చైనా దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి, దేశీయ తయారీ సామర్థ్యాలను పెంచే ఉద్దేశంతో 2026 జూన్ నుంచి అన్ని స్వచ్ఛ ఇంధన ప్రాజెక్టులు దేశీయంగా ఉత్పత్తి చేసిన సెల్స్‌ను సౌర పీవీ మాడ్యూళ్లలో వినియోగించాలని ప్రభుత్వం ఆదేశించింది. 2030 నాటికి 500 గిగావాట్ల (జీడబ్ల్యూ) పునరుత్పాదక ఇంధన సామర్థ్య లక్ష్యాన్ని సాధించడంలో దేశీయ సోలార్ ప్యానెళ్ల తయారీ సహాయపడనుంది.




### ప్రపంచంలోనే దిగ్గజ ఎనర్జీ, మెటీరియల్స్ కంపెనీ

గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో 5,000 ఎకరాల స్థలంలో రిలయన్స్ 'గిగా ఫ్యాక్టరీ'లను నిర్మిస్తోంది. సౌర ఫలకాలు, బ్యాటరీలు, హైడ్రోజన్ ఎలక్ట్రోలైజర్, ఫ్యూయెల్ సెల్స్ ఉత్పత్తి చేస్తోంది. సౌర ఫలకాలు సూర్యరశ్మిని గ్రహించి, ఫోటో వోల్టాయిక్ ప్రభావంతో విద్యుత్తుగా మారుస్తాయి. ప్రస్తుతం ఏడాదికి 10 గిగావాట్ల సామర్థ్యం ఉందని, వీలైనంత త్వరగా 20 గిగావాట్లకు చేరుకుంటామని రిలయన్స్ ముఖ్య ఆర్థిక అధికారి వి.శ్రీకాంత్ వెంకటాచారి మదుపర్ల సమావేశంలో పేర్కొన్నారు. 30 గిగావాట్ అవర్ బ్యాటరీ తయారీపైనా కంపెనీ దృష్టి సారించిందని తెలిపారు. 20 గిగావాట్ అవర్ సామర్థ్యాన్ని మాడ్యులర్ పద్ధతిలో విస్తరిస్తామని వెల్లడించారు. పునరుత్పాదక ఇంధన ఉత్పత్తిలో 150 బిలియన్ యూనిట్ల విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి భూమి, పంపిణీ వ్యవస్థ కోసం కంపెనీ చూస్తోందని వివరించారు.


గుజరాత్‌లోని కాండ్లాలో హరిత హైడ్రోజన్-రసాయనాల కాంప్లెక్స్‌ను రిలయన్స్ నిర్మిస్తోంది. ఇది మల్టీ జీడబ్ల్యూ ఎలక్ట్రోలైజర్ తయారీకి ఊతమిస్తుంది. ఈ ఏడాది ఆఖరుకల్లా 55 ఇంటిగ్రేటెడ్ కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లను కూడా కంపెనీ నిర్మించనుంది. కంపెనీకి ప్రస్తుతం 10 ఆపరేషనల్ ప్లాంట్లు ఉన్నాయి. ఇవన్నీ రిలయన్స్‌ను ప్రపంచంలోనే దిగ్గజ 'ఎనర్జీ అండ్ మెటీరియల్స్ కంపెనీ'గా మార్చడంలో సహాయపడతాయని కంపెనీ వివరించింది.

# అమెరికా టారిఫ్ వార్తలనూ గమనించాలి

**పాకిస్థాన్ పరిణామాలపై అప్రమత్తత**

**ఎఫ్ఎంసీజీ షేర్లకు నష్టాలు**

స్టాక్ మార్కెట్ దిశపై విశ్లేషకులు ఎటూ తేల్చలేకున్నారు. భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు మరింత తీవ్రమైతే.. మార్కెట్లలో ఒడుదొడుకులు తప్పవని పేర్కొంటున్నారు. గతవారం చివరి 2 రోజులు నష్టపోయిన సూచీలు ఈవారం కొంతమేర లాభ పడొచ్చని మరికొందరు విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా చూస్తే.. నిఫ్టీ-50 సూచీ 23,800-23,500 స్థాయిలో దిద్దుబలాటుకు గురికావచ్చని.. లాంగ్ పొజిషన్లు జత చేసుకునేందుకు ఇది సమయమలని అంటున్నారు. సమీప కాలంలో 25,500 పాయింట్లకు సూచీ వెళ్లొచ్చనీ పేర్కొంటున్నారు. మన మార్కెట్లలో ఈనెల 21-25 తేదీల్లోనే విదేశీ పోర్ట్‌ఫోలియో మదుపర్లు రూ.17,425 కోట్ల పెట్టుబడులు పెట్టారు. అయితే ఈనెల మొత్తంమీద చూస్తే, వీరి నికర ఉపసంహరణలు రూ.5,678 కోట్లుగా ఉన్నాయి.మహారాష్ట్ర దినోత్సవం సందర్భంగా గురువారం (మే 1న) సెలవు కావడంతో, ఈవారం ట్రేడింగ్ 4 రోజులే జరగనుంది. వివిధ రంగాలపై విశ్లేషకుల అంచనాలివీ..




నిఫ్టీ బ్యాంక్ ఒక శ్రేణిలో కదలాడొచ్చు. స్వల్పకాలానికి 55,000 పాయింట్ల స్థాయి కీలకం.

ఫలితాలపై మదుపర్లు దృష్టి సారిస్తున్నందున ఔషధ షేర్లు స్తబ్దుగా చలించొచ్చు.

జియో మాతృసంస్థ రిలయన్స్ ఫలితాల ప్రభావం టెలికాం షేర్లపై కనిపించొచ్చు. మే 13న ఫలితాలు ప్రకటించనున్న ఎయిర్‌టెల్ సాంకేతికంగా సానుకూలంగా ఉంది. లోహ రంగానికి వస్తే దేశీయంగా ఉక్కు వినియోగ వృద్ధి అంచనాలు మెరుగుపడితే, సంబంధిత షేర్లు పెరగొచ్చు. జిందాల్ స్టీల్(బుధ), జిందాల్ సా(శుక్ర) ఫలితాలను గమనించాలి. హిందాల్కో, టాటా స్టీల్, జిందాల్ స్టెయిన్‌లెస్, నాల్కో షేర్లపై 'కొనుగోలు' రేటింగ్‌ను ఓ బ్రోకరేజీ ఇస్తోంది. ఆయా కంపెనీల ఫలితాల నుంచి చమురు షేర్లకు సంకేతాలు అందొచ్చు. అంతర్జాతీయ మార్కెట్ల కదలికలు, చమురు ధరలూ ప్రభావం చూపుతాయి. ఎఫ్ఎంసీజీ కంపెనీల షేర్లు నష్టపోవచ్చు. గిరాకీ పుంజుకోవడంపై అగ్రశ్రేణి కంపెనీల యాజమాన్యాలు ఆందోళన వ్యక్తం చేయడం ఇందుకు నేపథ్యం. ఫలితాలను బట్టి వాహన షేర్లు కదలాడొచ్చు. మారుతీ సుజుకీ యాజమాన్యం వ్యాఖ్యల నుంచి సంకేతాలు అందిపుచ్చుకోవచ్చు. చాలా వరకు కంపెనీలు వాహన ధరలను పెంచినా మార్జిన్లపై ఒత్తిడి తప్పకపోవచ్చు. టీవీఎస్ మోటార్, ఎక్సైడ్ ఇండస్ట్రీస్ ఈ వారమే ఫలితాలను వెల్లడించనున్నాయి. సిమెంటు కంపెనీల షేర్లు స్వల్పకాలంలో కాస్త పెరగొచ్చు. అయితే విలువలు ఇంకా అధికంగానే ఉన్నందున లాభాలు పరిమితంగానే ఉండొచ్చు. అల్ట్రాటెక్ సిమెంట్, అంబుజా సిమెంట్ సోమ, మంగళ వారాల్లో ఫలితాలు ప్రకటించనున్నాయి.




## మే 1 నుంచి ఫ్లిప్‌కార్ట్ మెగా సేల్..

**కస్టమర్లకు జాక్‌పాట్.. ఈ వస్తువులపై 50% తగ్గింపు**

ప్రముఖ ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌కార్ట్ త్వరలో మెగా సేల్ మొదలుపెట్టనుంది. కోట్లాది మంది కస్టమర్ల కోసం SASA LELE సేల్‌ను తీసుకురాబోతోంది. ఈ సేల్ మే 2, 2025 నుంచి ఈ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లో ప్రారంభమవుతుంది.ఈ సమయంలో మీకు ఇష్టమైన స్మార్ట్‌ఫోన్‌ల నుంచి పెద్ద పెద్ద గృహోపకరణాల వరకు అన్నీ సరసమైన ధరకు కొనుగోలు చేయవచ్చు. మీరు ఫ్లిప్‌కార్ట్ ప్లస్ సభ్యులైతే ఒక రోజు ముందుగానే అంటే మే 1, 2025 నుంచి SASA LELE సేల్‌ను సద్వినియోగం చేసుకునే అవకాశం లభిస్తుంది.

**ఎస్‌బీఐతో కార్డుంటే బంపర్ ఆఫర్..**

ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ దేశంలోని అతిపెద్ద బ్యాంక్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో చేతులు కలిపింది. SBI క్రెడిట్ కార్డ్ ద్వారా చెల్లింపు చేసే కస్టమర్లు 10 శాతం వరకూ తగ్గింపును పొందుతారు. పూర్తి చెల్లింపు లేదా EMIలో కొనుగోలు చేసే వారికీ ఈ డిస్కౌంట్ వర్తిస్తుంది. దీనితో పాటు సేల్ ఆఫర్‌లో కస్టమర్లకు ఎక్స్ఛేంజ్ ఆఫర్, నో కాస్ట్ EMI ఆఫర్లు లభిస్తాయి. ఈ సేల్‌లో ఫ్లిప్‌కార్ట్ కస్టమర్లకు 50 శాతం వరకు భారీ తగ్గింపులను ఉండబోతున్నాయి.




## ఆహార మార్కెట్‌లోకి పేరెంట్ పెట్ ఫుడ్

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న అంకుర సంస్థ న్యూట్రిషన్ నెక్ట్స్.. పెంపుడు జంతువులకు వాటి వయసుకు తగిన పోషణ అందించేందుకు 'పేరెంట్' పేరిట ఆహారోత్పత్తులను ఆదివారం విడుదల చేసింది. ఇక్కడ నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ సీఈఓ ప్రహర్ష చెరుకూరి మాట్లాడుతూ.. పెంపుడు జంతువుల ఆహార మార్కెట్‌లో తమ ఉత్పత్తులు విప్లవాత్మక మార్పులు తెస్తాయని తెలిపారు. ప్రస్తుతం థాయిలాండ్‌లో ఈ ఉత్పత్తులు తయారవుతున్నాయని, అక్కడి నుంచి దిగుమతి చేసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణలోని వర్గల్ వద్ద అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సొంతంగా తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. సుమారు రూ.84 కోట్ల పెట్టుబడితో, సంవత్సరానికి 40,000 టన్నుల పెంపుడు జంతువుల ఆహారోత్పత్తులను తయారు చేయాలనేది తమ లక్ష్యమన్నారు. సంస్థ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ మెంటార్ డాక్టర్ వెంకట ధర్మేంద్ర బొప్పన మాట్లాడుతూ పెంపుడు జంతువులకు తగిన పోషకాహారాన్ని అందించే ఉత్పత్తుల ఎంపికలో చాలామంది ఇబ్బంది పడుతున్నారని, వారికి 'పేరెంట్' ఎంతో ఉపకరిస్తుందన్నారు. రెండేళ్ల పాటు అనేక పరిశోధనలు నిర్వహించి, ఈ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకొస్తున్నట్లు తెలిపారు.



## ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలోకి డిక్సన్ టెక్నాలజీస్

న్యూఢిల్లీ: డిక్సన్ టెక్నాలజీస్ ఎలక్ట్రానిక్స్ విడిభాగాల తయారీలోకి కూడా ప్రవేశిస్తోంది. అయితే తాము ప్రస్తుతం ఉత్పత్తి చేసే విడిభాగాలను తమ అవసరాలకే వినియోగిస్తామని, తదుపరి దశలో ఎగుమతులపై దృష్టి పెడతామని కంపెనీ సీఈఓ అతుల్ లాల్ తెలిపారు. తమ కంపెనీ భవిష్యత్ వృద్ధికి ఈ విడిభాగాల తయారీ మంచి అవకాశంగా నిలుస్తుందని చెప్పారు. తాము ఇప్పటికే డిస్‌ప్లే మాడ్యూల్స్‌పై ఒక ప్రాజెక్టును ప్రారంభించామని వెల్లడిస్తూ కెమెరా మాడ్యూల్స్, మెకానికల్ ఎంక్లోజర్స్, లిథియం అయాన్ బ్యాటరీలు వంటి విభిన్న రంగాల్లో గల అవకాశాలను మదింపు చేస్తున్నట్టు తెలిపారు.



# ఫిట్‌గా, యాక్టివ్‌గా ఉంటారు..!









గృహిణులు శరీరానికి వ్యాయామం ఉండట్లేదని ఫీల్ అవుతూ ఉంటారు. రోజంతా ఇంటిపనులతోనే సరిపోతుంది.. ఇక వ్యాయామాలని సమయం ఎలా కేటాయించాలని బాధపడుతూ ఉంటారు. అయితే.. ఇంటి పని చేస్తూ కూడా ఫిట్‌గా ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. గిన్నెలు శుభ్రం చేసుకోవడం, బట్టలు ఉతకడం.. ఇంటిని క్లీన్ చేసుకోవడం.. ఇలా మనం చేసే ప్రతి పనీ మన శరీరానికి వ్యాయామంలా పని చేస్తాయని నిపుణులు అంటున్నారు.? తుడిస్తే.. వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది.. ఇల్లు ఊడవడం, తుడవడం.. లాంటి పనులంటే చాలామంది ఇట్రెస్ట్ చూపించరు. కానీ ఈ పనులు చేస్తే.. భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి.. అవి మరింత దృఢమవుతాయి. అలాగే వెన్నెముక కూడా నిటారుగా ఉంటుంది. నిల్చొని చేస్తే.. కాళ్లు స్ట్రాంగ్ అవుతాయ్.. ఇంట్లో ఆడవాళ్లు ఎక్కువగా నిలబడే పనిచేస్తూ ఉంటారు. రోజంతా నిలబడి ఉంటే.. కాళ్లు లాగేస్తూ ఉంటాయి, లేదంటే 'నడుం నొప్పి వస్తుంది'. కొందరికైతే.. నీరసం కూడా వచ్చేస్తూ ఉంటుంది. ఇలా నిలబడి పనిచేస్తే..కాళ్లు, నడుం భాగంలోని కండరాలు దృఢమవుతాయని చెబుతున్నారు. షెల్ఫ్‌లు క్లీన్ చేస్తే.. ఇంట్లో ఉండే షెల్ఫ్‌లు, వస్తువులు శుభ్రం చేసేటప్పుడు మన భుజాలను పైకి, కిందికి కదపాల్సి ఉంటుంది. ఇలా చేయడం వల్ల భుజాల్లోని కండరాల్లో కదలికలు జరిగి అవి మరింత దృఢమవుతాయి. బట్టలు ఉతికి, ఆరేస్తే.. పొట్టలోని కండరాలకు మంచి వ్యాయామం అందుతుంది. అలాగే శరీరంలోని అనవసర క్యాలరీలు కూడా ఖర్చవుతాయి. కాబట్టి ఎప్పుడూ వాషింగ్ మెషీన్‌పై ఆధారపడకుండా.. అప్పుడప్పుడూ చేత్తో ఉతకడం అలవాటు చేసుకోండి. బట్టలు ఇంట్లోనే ఐరన్ చేసుకుంటే.. భుజాలు, కాళ్ల పిక్కల్లోని కండరాలకు వ్యాయామం అందుతుంది. బరువులెత్తితే.. మంచిదే.. ఇంటి పనుల్లో.. బరువులెత్తడం, వస్తువుల ను ఒకచోట నుంచి మరోచోటుకి మార్చడం కామన్. వీటి వల్ల కూడా శరీరానికి మంచి ఎక్సర్‌సైజ్ అందుతుంది. ఇలాంటి పనులు చేయడం వల్ల వెన్నెముక స్ట్రాంగ్ అవుతుంది. మోకాళ్ల సమస్యలూ రావు. అలాగే నడవడం, వంగడం లాంటివి చేస్తే.. నడుము స్ట్రాంగ్ అవుతుంది.

# ఆవనూనె ఇలా వాడితే గుండె, కీళ్ల సమస్యలు దూరం..









చలికాలం వచ్చిందంటే మనం ప్రతి విషయాల్లోనూ మార్పులు చేయాలి. అలాంటి వాటిలో నూనె కూడా మార్చాలి. అందుకోసం ఆవ నూనె వాడడం మంచిది. ఆవాల నూనెతో ఉపయోగాలు ఆవాల నూనెతో ఉపయోగాలు చలికాలంలో ఉదయం ఎక్కువగా చలి ఉంటుంది. ఇది బ్యాక్టీరియా, వైరల్ ఇన్ఫెక్షన్స్ ఎక్కువగా స్ప్రెడ్ అవుతుంటాయి. ఇలాంటప్పుడు అనేక సమస్యలు వస్తాయి. వీటిని తగ్గించేందుకు మెడిసిన్ వాడతాం. అయితే, సమస్య వచ్చాక బాధపడే బదులు రాకముందే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే మంచిది కదా. అందులో భాగంగా ఆవనూనె చాలా హెల్ప్ చేస్తుంది. దీనిని వాడితే అనేక సమస్యల నుండి మనల్ని మనం కాపాడుకోవచ్చు. ఆయుర్వేదంలో ఆవనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ ఉంటాయి. ఇవి మన బాడీకి విటమిన్ ఇ, మినరల్స్‌తో పాటు పోషకాలను అందిస్తాయి. చలికాలంలో ఆవనూనె తీసుకోవడం చాలా మంచిది. దీని వల్ల చాలా లాభాలు ఉన్నాయి.

గుండె ఆరోగ్యానికి.. ఆవాల నూనెలో ఒమేగా 3, ఒమేగా 6 మూలకాలు ఉన్నాయి. ఇవి శరీరంలో రక్త ప్రసరణ సులభతరం చేస్తాయి. రక్తపోటుని కంట్రోల్ చేయడం ద్వారా గుండె ఆరోగ్యాన్ని పెంచుతుంది. కాబట్టి, చలికాలంలో వంటల్లో ఆవ నూనె వాడడం వల్ల గుండె సమస్యలు దూరమవుతాయి.

జలుబు, దగ్గు.. జలుబు, దగ్గు సమస్యలతో బాధపడేవారు ఆవ నూనె వాడడం వల్ల రిలీఫ్‌గా ఉంటుంది. ఇందుకోసం కొద్దిగా ఛాతీపై ఆవ నూనె వేసి రుద్దాలి. దీని వల్ల ఛాతీలో పేరుకుపోయిన కఫం తగ్గిపోతుంది. దీని వల్ల బాడీలోని అదనపు నీరు కూడా తగ్గిపోతుంది. చాలా మందికి జలుబు ఎక్కువై శ్వాస తీసుకోవడం కూడా ఇబ్బందిగా ఉంటుంది. అలాంటివారు ఆవ నూనె రాస్తే సమస్య తగ్గిపోతుంది. అదే విధంగా వేడి నీటిలో కొద్దిగా ఆవ నూనె వేసి ఆవిరిపట్టినా ప్రయోజనం ఉంటుంది.

కీళ్ళనొప్పులు.. కలికాలంలో కాళ్ళు, చేతుల నొప్పులు ఉంటాయి. అందుకోసం ఆవ నూనెని చేసి వంట చేస్తే ఎముకల సంబంధిత సమస్యల దూరమవుతాయి. దీనికోసం వెల్లుల్లిని ఆవా నూనెలో వేసి మరిగించి నొప్పి ఉన్న చోట మసాజ్ కూడా చేయొచ్చు.

ఆర్థరైటిస్.. చలికాలంలో ఎముకల సమస్యలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి, గోరువెచ్చని ఆవ నూనెని మసాజ్ చేస్తే రక్త ప్రసరణ పెరిగి కీళ్ళనొప్పులు, తీవ్రంగా ఉండే నొప్పులు దూరమవుతాయి.

నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# చలికాలంలో మీ గుండె జాగ్రత్త..!









శీతాకాలంలో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం చాలా ముఖ్యం. వాతావరణ ఉష్ణోగ్రతలు వేగంగా తగ్గిపోవటానికీ, గుండె జబ్బులకీ మధ్య సంబంధం ఉందని స్వీడన్‌లోని లండ్ విశ్వవిద్యాలయం పరిశోధనలు స్పష్టం చేశాయి. చలికాలం హృదయ ఆరోగ్యంపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా, ఇప్పటికే గుండె సమస్యలు ఉన్నవారు.. చాలా జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. ఈ సీజన్‌లో ఎక్కువగా కరోనరీ ఆర్టరీ డిసీజ్ ముప్పు పెరుగుతుంది. ఈ సీజన్‌లో గుండె సమస్యలు రావడానికి కారణాలు, లక్షణాలు, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హోమియోపతి వైద్యురాలు వందనా గులాటీ మనకు వివరించారు.

గుండె సమస్యలు ఎందుకు వస్తాయి.. గుండె కండరాలకు రక్తాన్ని సరఫరా చేయడానికి బాధ్యత వహించే కొరోనరీ ధమనులు ఇరుకైన పుడు హార్ట్ బ్లాక్ ఏర్పడ్తుంది. సూర్యరశ్మి తక్కువగా ఉండటం, చల్లగాలులు తీవ్రంగా వీచటం, వాతావరణంలో తేమ ఎక్కువగా ఉండటం.. ఇలాంటి పరిస్థితుల్లో మన శరీరంలో ఉష్ణోగ్రతను నెగ్గుకొచ్చే శక్తి తగ్గిపోయి.. ఆ ప్రభావం నేరుగా ఒంట్లోని అవయవాల మీద పడుతోంది. (థర్మల్ కండక్షన్). దీంతో రక్తనా ళాలు చలికి ప్రతిస్పందించి.. ధమనుల్లో రక్తపోటు పెరిగిపోయి.. తీవ్రమైన వణుకు, గుండెపోటు రావడానికి ఆస్కారం ఉంటోందని నిపుణులు అంటున్నారు. చల్లని వాతావరణంలో రక్తపోటు పెరుగుతుంది, ఇది గుండెపై అదనపు ఒత్తిడిని కలిగిస్తుంది. ఇది గుండె సమస్యలు ముప్పును పెంచుతుంది.

ఇవి తింటే.. గుండె సమస్యలు రావు..!

ఈ లక్షణాలు కనిపిస్తాయి..
ఛాతీ నొప్పి, అసౌకర్యం
తరచుగా ఛాతీ బిగుతుగా అనిపించడం, ఒత్తిడిగా అనిపించడం జరుగుతుంది.
శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది
చిన్న పని చేసినా.. అలసటగా, బలహీనంగా అనిపిస్తుంది. గుండెకు రక్త ప్రసరణ తగ్గి.. మూర్ఛ, మైకము వస్తాయి.

వెచ్చగా ఉండండి..
ఈ సీజన్‌లో గుండె సమస్యలు, గుండె పోటు నుంచి రక్షణ పొందడానికి.. వెచ్చగా ఉండటం చాలా ముఖ్యం. మీరు వెచ్చగా ఉండటానికి ఉన్ని దుస్తులు ధరించండి. ఇవి చలి నుంచి.. రక్తనాళాలు కుంచించుకుపోకుండా నిరోధిస్తుంది.

రోజూ వ్యాయామం చేయండి..
గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి, రోజూ వ్యాయామం చేయడం చాలా ముఖ్యం. వ్యాయామం మీ గుండెకు రక్తప్రసరణను మెరుగుపరుస్తుంది. చలికాలంలో బయట వ్యాయామం చేయడం కంటే.. ఇంట్లోనే వర్క్‌అవుట్స్ చేయండి.

హెల్తీ డైట్ తీసుకోండి.. మీ గుండె ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి.. మీ డైట్‌లో పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, లీన్ ప్రొటీన్లు తీసుకోండి. వీటిల్లోని యాంటీ ఆక్సిడెంట్లు, పీచు గుండె ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి.

ఒత్తిడి తగ్గించుకోండి..
ఒత్తిడి కారణంగానూ గుండె సమస్యల ముప్పు పెరుగుతుంది. ఒత్తిడి తగ్గడానికి దోహదం చేసే ప్రాణాయామం, ధ్యానం వంటి వాటితో గుండెజబ్బు ముప్పు 48% వరకు తగ్గుతున్నట్టు అధ్యయనాలు పేర్కొంటున్నాయి. కాబట్టి రోజూ కొంతసేపు ప్రశాంతమైన వాతావరణంలో వీటిని సాధన చేయడం మంచిది. నీళ్లు పుష్కలంగా తాగండి, ఎందుకంటే డీహైడ్రేషన్ గుండెపై ఒత్తిడిని కలిగిస్తుంది.

# ఇంట్లోనే పెడిక్యూర్ చేసుకోండిలా..!



బ్యూటీ పార్లర్‌లో పెడిక్యూర్ కోసం వందల రూపాయలు ఖర్చు చేస్తూ ఉంటారు. ఇంట్లోనే కొన్ని సహజ పదార్థాలతో మీ పాదాలను మెరిపించేయండి.

అందంగా ఉండాలని ఎవరికుండదు? అందంగా కనిపించడానికి ప్రయత్నం చేయని వారుండరు. ఈ రోజుల్లో.. జుట్టు నుంచి పాదాల వరకూ ప్రతి ఒక్కటీ అందంగా ఉండాలి అని కోరుకునే అమ్మాయిలే ఎక్కువ. అందం కోసం ఎంత ఖర్చైనా పెడుతున్నారు. మృదువైన, అందమైన కాళ్ల కోసం.. పార్లర్‌లో పెడిక్యూర్ చేయించుకుంటూ ఉంటారు. కొన్ని సార్లు పాదాలకీ అంత ఖర్చెందుకు అనిపిస్తుంది. ఇంట్లోనే కూర్చుని సహజ పదార్థాలతో మీ పాదాలను అందంగా, మృదువుగా మార్చుకోవచ్చు. అది ఎలానో ఈ స్టోరీలో చూద్దాం.

ముందుగా కాలి గోళ్ల పెయింట్‌ను తొలగించండి. తరువాత గోళ్లను అనుకున్న రీతిలో కట్ చేసుకోండి. ఆ తరువాత ఒక టబ్‌లో గోరువెచ్చని నీళ్లు తీసుకుని దానిలో చిటికెడు ఉప్పు, సుగంధ నూనే, నిమ్మరసం షాంపు వేసి 30 నిమిషాల పాటు పాదాలను నానబెట్టండి. ఉప్పును చేర్చటం వల్ల పాదాల్లోని దుమ్మును దూరం చేసి చర్మాన్ని మృదువుగా చేస్తుంది.

మంచి ఫ్యూమిస్‌స్టోన్‌తో మురికి వదిలేంత వరకూ స్క్రబ్ చేయాలి. లేదా గరుకుగా ఉండే పిండితో మడమలు అరికాళ్లు శుభ్రంగా రుద్దాం. పాదాల చుట్టూ పేరుకున్న మృతకణాలు, తెల్లనిపొర తొలగిపోయి మృదువుగా మారతాయి.

ఈ ప్రక్రియ మొత్తం పూర్తయిన తరువాత మర్దనా ఆయిల్ లేదా మాయిశ్చరైజర్‌తో పాదాలను మొదట సుతిమెత్తంగా, తరువాత కాస్త గట్టిగా మసాజ్ చేసుకోండి.

ఇప్పుడు స్క్రబ్ చేసుకోవడానికి రెండు స్పూన్ల కొబ్బరి నూనె, నాలుగు చెంచాల చక్కెర, స్పూన్ చొప్పున నిమ్మరసం, తేనెలను ఒక గిన్నెలో వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని వేళ్ళ, అరికాళ్లకు మసాజ్ చేసి, ఆపై నీటితో కడిగేసుకోవాలి. ఆ తర్వాత మాయిశ్చరైజర్ అప్లై చేసుకోండి.

వారానికి రెండు సార్లు ఇలా..
పాదాలను మెరిపించడంలో అరటితొక్కలు చక్కగా పనిచేస్తాయి. అరటితొక్కలను పాదాలపైన రుద్దితే మృతకణాలు, దుమ్మూ ధూళీ తొలగిపోతాయి. అరటి తొక్కలను ముక్కలుగా తరిగి కొద్దిగా తేనె వేసి పేస్టు చేయాలి. ఈ పేస్టుని పాదాలకు రాయాలి. అరగంట తరువాత సాధారణ నీటితో కడిగేయాలి. ఇలా వారానికి రెండుసార్లు ఇలా చేయడం వల్ల పాదాలు మృదువుగా మారడంతో పాటు, చక్కగా మెరుస్తాయి.

గమనిక: ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. అందం, ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# శీతాకాలంలో మీ పిల్లల కళ్లను రక్షించడానికి..





శీతాకాలంలో పిల్లల కళ్లపై ప్రత్యేక శ్రద్ధ వహించడం చాలా ముఖ్యం. ఎందుకంటే.. కఠినమైన వాతావరణం వారి కళ్ల పై ప్రతికూల ప్రభావం చూపుతుంది. అలెర్జీలు, కంటి వాపు, పొడిబారడం, కళ్ల నుంచి నీరు రావడం, కండ్లకలక వంటి సాధారణ వైరల్ ఇన్‌ఫెక్షన్లు.. ఎక్కువగా ఎటాక్ చేస్తుంటాయి. వీటిని దృష్టిలో ఉంచుకుని ఈ సీజన్‌లో మీ పిల్ల కంటి ఆరోగ్యంపై మరింత కేర్ తీసుకుంటే మంచిది. కోయంబత్తూర్‌లోని శంకర ఐ హాస్పిటల్‌లోని పీడియాట్రిక్ ఆప్తాల్మాలజిస్ట్ డాక్టర్ రాజేష్ ప్రభు.. చలికాలంలో చిన్నారుల కంటి సంరక్షణకు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మనకు వివరించారు.

రెప్పలు వేయమని గుర్తుచేయండి..
సాధారణంగా కొన్ని సెకన్లకోసారి కళ్లు ఆర్పుతాం. దీని ద్వారా కళ్లకు అలసట తగ్గడమే కాదు.. పొడిబారకుండానూ ఉంటాయి. ఈ డిజిటల్ జనరేషన్‌లో పిల్లలు ఫోన్లకు బాగా ఎడిక్ట్ అయ్యారు. గ్యాడ్జెట్లను చూసేప్పుడు కన్నులు ఆర్పడం మర్చిపోతూ ఉంటారు. దీంతో కళ్ల మంటలు, నీరు కారడం, తలనొప్పి వంటి సమస్యలు వస్తాయి. కనురెప్పలు వేయమని వారికి, తరుచు గుర్తుచేయండి. అంతేకాదు, ఓ నిమిషం పాటు అదేపనిగా కనురెప్పలు మూయడం, తెరవడం చేయమనండి. అలాగే రోజులో గుర్తుంచుకొని మరీ ఇలా కొన్ని సెకన్లు చేయమనండి. కంటిచూపు సమస్యలు రాకపోవడమే కాదు, ఏకాగ్రతా పెరుగుతుంది.

సరిపడా నీరు తాగిపించండి..
సరిపడా నీళ్లు, ద్రవ పదార్థాలు తీసుకుంటే.. శరీరం హైడ్రేట్‌గా ఉంటుంది. సరిపడా నీళ్లు శరీరాన్ని క్లీన్ చేస్తుంది, టాక్సిన్స్‌ను తొలగిస్తుంది. అంతేకాకుండా.. కంటి ఒతత్తిడిని తగ్గిస్తతుంది. మీ చిన్నారి హైడ్రేట్‌గా ఉండటానికి సరిపడా నీరు, ద్రవ పదార్థం అందించండి. రోజుకు కనీసం 8 గ్లాసుల నీరు ఇవ్వండి.

పైకి.. కిందకి..గంటల కొద్దీ చదవడం, అదే పనిగా గ్యాడ్జెట్లను చూస్తూ కూర్చోవడం .. కళ్లపై ఒత్తిడిని పెంచుతుంది. రెండు కళ్లనూ పైకీ, కిందకీ నెమ్మదిగా పలుమార్లు తిప్పాలి. తర్వాత అన్ని మూలలూ కలిసేలా గుండ్రంగా తిప్పాలి. ఇలా మూడు సెట్లలా చేయిస్తే చాలు. ఈ వ్యాయామం కంటిని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలం ఎండ తక్కువగా ఉన్నా.. యూవీ కిరణాలు ఎక్కువగా ఉంటాయి. ఇవి కంటికి హాని చేస్తాయి. మీ చిన్నారి కంటిని రక్షించడానికి.. వాళ్లు కూలింగ్ గ్లాసెస్ ధరించేలా చూసుకోండి. కళ్లద్దాలు.. పొగమంచు, వాయు కాలుష్యం నుంచి కూడా వారి కళ్లను రక్షిస్తాయి. రెండు అరచేతులను ఒకదానికొకటి మృదువుగా రుద్దుకొని కాస్త వేడి పుట్టగానే వాటిని కళ్లపై ఉంచుకోమని చెప్పాలి. దీంతో కళ్లకు రక్తప్రసరణ బాగా జరుగుతుంది. దృష్టి సంబంధిత సమస్యలు రావు. ఇలా 15 సార్లు చేయించాలి. ఆపై మనసులో ఏదైనా ఒక వస్తువును తలచుకుంటూ కళ్లు మూసుకొని అయిదు నిమిషాలు ధ్యానం చేయమనండి. ఇదీ కళ్ల ఆరోగ్యాన్ని రక్షిస్తుంది.

# కడుపు ఇన్ఫెక్షన్ ఉన్నవారు ఇవి తింటే..

















కొందరికి తీసుకున్న ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం, గ్యాస్ట్రిక్ సమస్యలు, వికారం, వాంతులు వంటి సమస్యలు ఇబ్బంది పెడుతుంటాయి. ఇవి కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా కావచ్చు. దీన్ని స్టమక్ బగ్ అని కూడా పిలుస్తుంటారు. ఇది జీర్ణవ్యవస్థకు వాపు కలిగించే ఒక ఇన్ఫెక్షన్. ఇది సాధారణంగా.. నోరోవైరస్, రోటవైరస్ కారణంగా వస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ కారణంగా.. వికారం, వాంతులు, అతిసారం, జ్వరం, పొత్తికడుపు నొప్పి వంటి సమస్యలు ఎదురవుతాయి. ఆరోగ్యకరమైన ఆహారంతో.. కడుపులో ఇన్ఫెక్షన్‌ను నయం చేయలేనప్పటికీ.. దీని లక్షణాలను తగ్గించడానికి కొన్ని ఫుడ్స్ సహాయపడతాయి, ఇవి సమస్య నుంచి త్వరగా కోలుకోవడానికి మద్దతు ఇస్తాయి. విరేచనాలు, వాంతులు డీహైడ్రేషన్‌కు దారితీస్తాయి. అందుకే కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు.. సరిపడా నీళ్లు తాగడం చాలా ముఖ్యం. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా బాధపడేవారు ఎలాంటి ఫుడ్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.

అల్లం.. అల్లంలో శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ, యాంటీ బాక్టీరియల్ గుణాలు ఉంటాయి. ఇవి కడుపు లైనింగ్‌కు ఉపశమనం ఇస్తాయి. అల్లం వికారం నుంచి ఉపశమనం ఇవ్వడానికి సహాయపడుతుంది. కడుపు ఇన్ఫెక్షన్ నుంచి.. ఇబ్బంది పడేవారు, అల్లం టీ తీసుకుంటే కడుపు ఇన్ఫెక్షన్ లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. వారి డైట్‌లోనూ అల్లం చేర్చుకుంటే మంచిదని నిపుణులు అంటున్నారు.

అరటిపండ్లు.. అరటిపండ్లు.. సులభంగా జీర్ణమవుతుంది. అరటిపండ్లలోని ఫ్యాట్స్, పిండిపదార్థాలు, ప్రోటిన్, ఫైబర్, పొటాషియం, ఫాస్ఫరస్, పెప్టిన్, సుక్రోజ్, ఫ్రక్టోజ్, గ్లూకోజ్, విటమిన్-సి, విటమిన్-బి6 వంటి పోషకాలు ఉంటాయి. ఇవి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. అరటిపండ్లలోని ఫైబర్ పేగు కదలికలను మెరుగుపరుస్తుంది. ఇది జీర్ణక్రియకు మేలు చేస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. పండిన అరటిపండ్లు, అరటిపండు స్మూతీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

టోస్ట్.. నార్మల్ టోస్ట్ కడుపులోని అధిక యాసిడ్‌ను గ్రహిస్తుంది. ఇది కడుపు ఇన్ఫెక్షన్ నుంచి ఉపశమనం అందిస్తుంది. మీ డైట్‌లో హోల్‌గ్రేయిన్, గ్లూటెన్ ఫ్రీ టోస్ట్ తీసుకోండి.

పెరుగు.. పెరుగులో ప్రోబయోటిక్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ గట్‌లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియాను సమతుల్యను పునరుద్ధరిస్తాయి. కడుపులో ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బందిపడేవారు వారి డైట్‌లో పెరుగు తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

అన్నం.. తెల్ల అన్నం కడుపుకు సున్నితంగా ఉంటుంది, సులభంగా జీర్ణమవుతుంది. దీనిలో కార్బోహైడ్రేట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తి స్థాయిలను తిరిగి నింపడానికి సహాయపడతాయి.

చికెన్, కూరగాయలు సూప్.. కడుపు ఇన్ఫెక్షన్ కారణంగా ఇబ్బంది పడేవారు.. చికెన్, కూరగాయలు సూప్ తీసుకుంటే..కడుపుకు సున్నితంగా ఉంటుంది, శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడతాయి. వీటిలో విటమిన్లు, మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి. ఇవి జీర్ణక్రియకు కూడా మేలు చేస్తుంది.,

లీన్ ప్రోటీన్.. ఉడికించిన చికెన్, చేపలు, టోఫు వంటి లీన్ ప్రొటీన్ మూలాలను తీసుకోవడం వల్ల కండరాల కణజాలాన్ని బాగు చేయడాని, నిర్వహించడానికి తోడ్పడతాయి. ఎక్కువ మసాలాలు లేకుండా.. మైల్డ్‌గా తీసుకోండి.

చామంతి టీ.. చమోమిలే టీలో ఓదార్పు గుణాలు ఉన్నాయి, ఇది కడుపు నొప్పి నుంచి ఉపశమనం ఇవ్వడానికి.. తోడ్పడతాయి. ఇది జీర్ణక్రియకు కూడా సహాయపడుతుంది. ఇది ప్రశాంతమైన నిద్రను ప్రోత్సహిస్తుంది. కడుపు ఇన్ఫెక్షన్లతో బాధపడేవారు.. చామంతి టీ తీసుకోవాలని నిపుణులు అంటున్నారు.

# నిర్మాతగా రామ్ పోతినేని..!

హీరోలు నిర్మాతలు అయినంత తేలికగా నిర్మాతలు హీరోలు కాలేరు. కానీ అప్పుడప్పుడు టెక్నీషియన్స్ కూడా హీరోలుగా తమ అదృష్టం పరీక్షించుకుంటూ ఉంటారు. నిజానికి దర్శకులు చాలామంది తమకు నచ్చిన కథను నిర్మాతగా మారితేనే చేయగలమనే నమ్మకంతో ప్రొడ్యూసర్స్ అవుతుంటారు. హీరోలు కూడా తమకు నచ్చిన దర్శకుడిని, నచ్చిన కథను తెర మీద చూసుకోవడానికి నిర్మాతలుగా మారుతుంటారు. అయితే కొందరు కేవలం తామే హీరోలుగా నటించడం కాకుండా కథానుగుణంగా యంగ్ టాలెంట్ నూ ప్రోత్సహిస్తూ ఉంటారు. నాని అలా 'అ', 'హిట్' చిత్రాలను నిర్మించాడు. 'హిట్ –3'లో తానే హీరోగా చేశాడు. విజయ్ దేవరకొండ కూడా తనతో 'పెళ్ళిచూపులు' సినిమా తెరకెక్కించిన దర్శకుడు తరుణ్ భాస్కర్ హీరోగా 'మీకు మాత్రమే చెబుతా' మూవీని తీశాడు. తాజాగా యంగ్ హీరో ఉస్తాద్ రామ్ పోతినేని సైతం నిర్మాతగా మారబోతున్నాడని తెలుస్తోంది. ప్రస్తుతం రామ్ కు గడ్డు కాలం నడుస్తోంది.



అతని చిత్రాలన్నీ బాక్సాఫీస్ బరిలో వరుసగా ఫెయిల్ అవుతున్నాయి. 'స్కంద, డబుల్ ఇస్మార్ట్' పరాజయాల నుండి కాస్తంత కోలుకున్న రామ్ ఇప్పుడు 'ఆంధ్రా కింగ్ తాలుకా' సినిమాలో నటిస్తున్నాడు. ఆంధ్రా కింగ్ గా ఉపేంద్ర నటిస్తున్న ఈ చిత్రంలో భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్. 'మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి' ఫేమ్ మహేశ్ బాబు దీనికి దర్శకుడు. ఈ సినిమా కోసం రామ్ గీత రచయితగానూ మారాడు. అలానే త్వరలో నిర్మాత అవుతున్నాడని సమాచారం. విశేషం ఏమంటే... ఇప్పటికే తెలుగు సినిమా రంగంలో రామ్ పెద్దనాన్న రవికిశోర్ 'స్రవంతి మూవీస్' పేరుతో సినిమాలు నిర్మిస్తున్నారు. రామ్ తోనే కాకుండా ఆయన బయటి హీరోలతోనూ సినిమాలు తీస్తున్నారు. అయితే... పెదనాన్న నీడలో కాకుండా తన అభిరుచికి తగ్గట్టుగా సినిమాలు నిర్మించాలని రామ్ భావించాడట. అందుకే ఓన్ బ్యానర్ పెట్టబోతున్నాడని తెలిసింది. తొలి చిత్రం ద్వారా ఓ కొత్త దర్శకుడిని రామ్ పరిచయం బోతున్నాడట. అయితే ఈ సినిమాలో రామ్ నటిస్తాడా? వేరే వాళ్ళతో కేవలం మూవీ మాత్రం నిర్మిస్తాడా అనేది తెలియాల్సి ఉంది. 'ఆంధ్రా కింగ్ తాలుకా' మూవీ విడుదలైన తర్వాత ఓన్ బ్యానర్ కు సంబంధించిన ప్రకటన వస్తుందని తెలుస్తోంది.



## పెళ్లి తర్వాత మెగా కోడలి
# మొదటి సినిమా

మెగా కోడలు లావణ్య త్రిపాఠి పెళ్లి తర్వాత కొన్ని రోజులు సినిమాలకు బ్రేకినిచ్చిన విషయం తెలిసిందే. 2023లో వరుణ్ తేజ్‌తో కలిసి వివాహ బంధంలో అడుగుపెట్టిన లావణ్య సుమారు ఏడాదిపాటు సినిమాలకు గ్యాప్ ఇచ్చింది. అయితే పెళ్లి తర్వాత మెగా కోడలిగా రీ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు తెలిపింది. లావణ్య ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం సతీ లీలావతి(). భీమిలీ కబడ్డీ జట్టు సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న తాతినేని సత్య ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాలపై నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు మేకర్స్. ఈ ఫస్ట్ లుక్‌లో లావణ్య కోపంతో అరుస్తున్నట్లు కనిపిస్తుంది. అయితే మూవీ భార్య భర్తలమధ్య ఉన్న అనుబంధం ఆధారంగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. మలయాళ నటుడు దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ మూవీకి మిక్కీ జె. మేయర్ సంగీతం అందిస్తుండగా, సినిమాటోగ్రాఫర్‌గా బినేంద్ర మీనన్, ఎడిటింగ్ బాధ్యతలను సతీష్ సూర్య చేపడుతున్నారు. మరోవైపు లావణ్య– వరుణ్ దంపతులు త్వరలోనే తల్లిదండ్రులం కాబోతున్నట్లు ఇటీవల ప్రకటించారు.



# నిహారికకు ఇష్టం లేకుండా పెళ్లి చేశాం..

మెగా బ్రదర్ నాగబాబు ప్రస్తుతం ఒక పక్క రాజకీయాలతో బిజీగా ఉన్నా కూడా అప్పుడప్పుడు పలు సినిమాల్లో నటిస్తూ బిజీగా మారాడు. ఇక చాలా రేర్ గా యూట్యూబ్స్ కి ఇంటర్వ్యూలు ఇచ్చే నాగబాబు తాజాగా ఒక యూట్యూబ్ ఛానెల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో తన పిల్లల గురించి మాట్లాడాడు. నాగబాబుకు కొడుకు వరుణ్ తేజ్, కూతురు నిహారిక ఉన్నారు. ముకుంద సినిమాతో వరుణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చాడు. మంచి వైవిధ్యమైన కథలను ఎంచుకుంటూ వరుణ్ తనకంటూ అభిమానులను సంపాదించుకున్నాడు. ఏడాది క్రితం హీరోయిన్ లావణ్య త్రిపాఠిని వివాహం చేసుకున్న వరుణ్ కొన్నేళ్లుగా మంచి హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు. ప్రస్తుతం వరుణ్ ఒక కొరియన్ హర్రర్ కథ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రంలో నటిస్తున్నాడు. నిహారిక కొణిదెల.. మెగా కాంపౌండ్ నుంచి ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ఏకైక వారసురాలు. ఒక మనసు సినిమాతో ఆమె టాలీవుడ్ కు పరిచయమైంది. అయితే మొదటి సినిమాతోనే విమర్శలు అందుకున్న నిహారిక ఆ తరువాత పలు సినిమాల్లో నటించినా కూడా ఆశించిన ఫలితాన్ని అందుకోలేకపోయింది.

# నా బాడీ నా ఇష్టం : శృతిహాసన్



కమల్ హాసన్ గారాల పట్టి శృతి హాసన్ ఎంత స్ట్రైట్ ఫార్వార్డ్ అనేది ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తనకు సంబంధించిన ఏ విషయం అయిన నిర్మొహమాటంగా చెప్పేస్తుంది. మల్టీ టాలెంటెడ్ అయిన శృతి హాసన్ టీనేజ్‌లో ఉన్నప్పుడే సింగర్‌గా కెరీర్‌ను మొదలు పెట్టింది. ఆ తర్వాత స్వయంగా ఎన్నో ఆల్బమ్‌లను కూడా రూపొందించింది. ఈ క్రమంలోనే 'హే రామ్' అనే చిత్రంలో చిన్న పాత్రతో నటిగా ఎంట్రీ ఇచ్చిన ఈ ముద్దుగుమ్మ లక్ అనే హిందీ చిత్రంలో నిపించింది. ఇక, తెలుగులో వచ్చిన 'అనగనగా ఓ ధీరుడు'తో శృతి హీరోయిన్‌గా జర్నీని స్టార్ట్ చేసింది. అయితే పవన్ కళ్యాణ్ సరసన నటించిన గబ్బర్ సింగ్ చిత్రం శృతి హాసన్ ఫేట్‌ని మార్చేసింది అని చెప్పాలి. కుర్ర హీరోలతోనే కాకుండా సీనియర్ హీరోలతో కూడా శృతి హాసన్ సినిమాలు చేస్తుంది. ఆ మధ్య ప్రభాస్‌తో 'సలార్', బాలకృష్ణతో 'వీరసింహారెడ్డి', చిరంజీవితో 'వాల్తేరు వీరయ్య' మూవీలతో హ్యాట్రిక్ హిట్లు కొట్టింది. త్వరలో సలార్2తో సందడి చేయనుంది. అయితే కెరీర్ పరంగా శృతికి పెద్ద సమస్యలేమి లేవు కాని పర్సనల్ లైఫ్‌లోనే డిస్టబెన్స్ ఎక్కువ అవుతుంది. అప్పట్లో విదేశీ గాయకుడు మైకేల్ కోర్సలేతో డేటింగ్ చేసిన ఈ అమ్మడు అతడిని కమల్ హాసన్‌కు పరిచయం కూడా చేసింది. దాంతో శృతి హాసన్, మైకేల్ కోర్సలే పెళ్లి చేసుకుంటారని అంతా అనుకోగా, కొద్ది రోజులకే వీళ్ళు బ్రేకప్ చెప్పుకున్నారు. మైకేల్‌తో విడిపోయిన తర్వాత శృతి హాసన్.. డూడుల్ ఆర్టిస్టు అయిన శాంతను హజారికాతో ప్రేమాయణం కొనసాగించింది. అతడితో ఎంజాయ్ చేసిన ఫొటోలు అన్ని కూడా సోషల్ మీడియాలో షేర్ చేసేది. అతడితో రొమాంటిక్‌గా గడిపింది. కాని ఎందుకో ఏమో శాంతనుకు శృతి హాసన్ బ్రేకప్ చెప్పేసింది. అయితే తాజాగా శృతి హాసన్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర కామెంట్స్ చేసింది. టీనేజ్ లో ఉన్నప్పుడు నా ముక్కు నాకు నచ్చకపోవడంతో 'సర్జరీ' చేయించుకున్నాను అని తెలిపింది. ఇక ముఖం మరింత అందంగా కనిపించేందుకు పిల్లర్స్ కూడా వాడాను. కొంత మంది వీటిని బయటకి చెప్పుకోవడానికి ఇష్టపడరు.

# వరుస సినిమాలతో ప్రియాంక మోహన్ బిజీ



హీరోలతో వరుసగా సినిమాలు చేస్తోంది ఈ అమ్మడు. పేరుకు మలయాళ న అయినా పక్కింటమ్మాయిలా కనిపిస్తూ తెలుగు ఆడియెన్స్ కు బాగా చేరవవుతోంది. తన అందం, అభినయంతో టాలీవుడ్ లో క్రమంగా స్టార్ హీరోయిన్ గా ఎదుగుతోంది. కెరీర్ ప్రారంభంలోనే నాని, శర్వానంద్ లాంటి ప్రామిసింగ్ హీరోలతో కలిసి స్క్రీన్ షేర్ చేసుకుంది. ఈ అందాల తార ఇప్పుడు ఏకంగా పవర్ స్టార్ పవన్ కల్యాణ్ సినిమాలో హీరోయిన్ ఛాన్స్ కొట్టేసింది. స్టైలిష్ డైరెక్టర్ సుజిత్ తెరకెక్కిస్తోన్నతెరకెక్కిస్తోన్న ఓజీలో ఈ బ్యూటీనే మెయిన్ హీరోయిన్ గా ఎంపికైంది ప్రియాంక మోహన్. చివరిగా సరిపోదా శనివారంతో బ్లాక్ బస్టర్ మూవీని ఖాతాలో వేసుకుంది ప్రియాంక అరుళ్ మోహన్. సినిమాలతో పాటు సోషల్ మీడియాలోనూ యాక్టివ్ గా ఉండే ఆమె రెగ్యులర్ గా ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. మొన్నటివరకు గ్లామర్ డోస్ కు దూరంగా ఉండే ఈ అమ్మడు ఇప్పుడు తన బ్యూటీ ఫుల్ ఫొటోలతో అభిమానులను మెప్పిస్తుంది. 2019లో కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది ప్రియాంక మోహన్. అదే సంవత్సరం న్యాచురల్ స్టార్ నాని 'గ్యాంగ్ లీడర్' సినిమాతో తెలుగు సినిమాకు పరిచయమైందీ అందాల తార. ఆతర్వాత శర్వానంద్ తో శ్రీకారం సినిమాలో నటించింది. ఆతర్వాత టాలీవుడ్ లో గ్యాప్ ఇచ్చింది. తాజాగా ఈ అమ్మడు సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు అభిమానులను కవ్విస్తున్నాయి. చీరకట్టులో అందాలు ఒలకబోస్తూ క్రేజీ ఫోటోలను పంచుకుంది. ఈ ఫోటోల పై నెటిజన్స్ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,